



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY






సంపుటి 10 | సంచిక 192 | కర్నూలు | శనివారం ఆగష్టు 09 202 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi





భారత్, అమెరికా దేశాల మధ్య సుంకాల విషయంలో చర్చ జోరుగా సాగుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్ నుంచి వచ్చే వస్తువులపై మరో 25 శాతం సుంకం విధించారు. ఇప్పటికే ఉన్న 25 శాతంతో కలిపి ఇప్పుడు మొత్తం 50 శాతం సుంకం అయ్యింది. దీనికి ప్రధాన కారణం, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందని ట్రంప్ అసహనం వ్యక్తం చేయడం

ఈ విషయంలో శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని నరేంద్ర మోదీ ఒక ఎమర్జెన్సీ కేబినెట్ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో అమెరికాతో ఎలా ముందుకెళ్లాలి, ఏ వ్యూహం అవలంబించాలనే దానిపై చర్చించనున్నారు. వాణిజ్య సంబంధాల్లో పెరిగిన ఉద్రిక్తతలు, దేశ ఆర్థిక ప్రయోజనాల రక్షణ కోసం తీసుకోవాల్సిన నిర్ణయాలపై మంత్రివర్గ సభ్యులతో ప్రధాని సుదీర్ఘంగా మాట్లాడనున్నారని సమాచారం.

**సుంకాల పెంపు ఎందుకు..:** ఇండియాపై డొనాల్డ్ ట్రంప్ గురువారం నాడు సుంకాల విషయంలో సంచలన ప్రకటన చేశారు. సుంకాల విషయం పరిష్కారం కాక ముందు భారత్‌తో ఎలాంటి వాణిజ్య ఒప్పంద చర్చలు ఉండవని స్పష్టం చేశారు. ఇది భారత్‌కు పెద్ద షాక్ లాంటిది. మె?దటగా జులై 20 నుంచి అమెరికా 25 శాతం సుంకం విధించగా, ఇప్పుడు తాజాగా మరో 25 శాతం పెంచడం సంచలనం సృష్టిస్తోంది. ఇందుకు ప్రధాన కారణం.. రష్యా నుంచి భారత్ చమురు కొనడం ట్రంప్‌కు నచ్చడం లేదు.

**ఆర్థిక వ్యవస్థపై ప్రభావం.. :** భారత్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ చర్యను అన్యాయం, అసమంజసం అంటూ ఖండించింది. భారత్‌కు తన శక్తి అవసరాలు, వ్యూహాత్మక స్వాతంత్ర్యం ఉన్నాయని, వాటిని గౌరవించాలని అమెరికాకు సూచించింది. 50 శాతం సుంకాలు చిన్న విషయం కాకపోవడంతో మన దేశ ఆర్థిక వ్యవస్థపై ఇది తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

**మోదీ రియాక్షన్ :** ప్రధాని మోదీ ఈ విషయంపై గట్టిగానే స్పందించారు. ఢిల్లీలో నిన్న జరిగిన ఎంఎస్ స్వామినాథన్ శత జయంతి సదస్సులో మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు, చేపల వ్యాపారులు, పాడి రంగంలో ఉన్నవారి ప్రయోజనాలను కాపాడతామన్నారు.




## తెలుగింటి ఆడపడుచులందరికీ వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు

అమరావతి: ప్రతి సంవత్సరం, శ్రావణ మాసంలో వరమహాలక్ష్మి పండుగను జరుపుకుంటారు. ఈరోజున మహి ళలు ఉపవాసంఉంటూదీర్ఘకాలం సుమంగ ళిగాఉండాలనివరలక్ష్మీ వ్రతం చేస్తారు. సిరులతల్లి లక్ష్మీదేవిని భక్తితో పూజిం చడం వల్ల అష్టైశ్వర్యాలు లభిస్తాయని వారినమ్మకం. ఈ పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రినారా చంద్ర బాబు నాయుడు తెలుగింటి ఆడపడుచు లందరికీ వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్ష లు తెలిపారు. ఆ మహాలక్ష్మి మీ ఇంటి ల్లిపాదికీ అష్టైశ్వర్యాలు, ఆరోగ్య, ఆనం దాలను అనుగ్రహించాలని కోరుకుంటు న్నట్లుసోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మహి ళలకు శుభాకాంక్షలు తెలిపారు. లోకేశ్



ఎక్స్ లో స్పందిస్తూ.. వరలక్ష్మీ వ్రతం మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు. వరలక్ష్మి దేవి అనుగ్రహం అందరికీ అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగ చేయాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరికీ కలగాలని కోరుకుంటూ శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు తెలిపారు మంత్రి నారా లోకేశ్.మరోవైపు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వరలక్ష్మీ వ్రతం పూజలు ఘనంగా జరుగుతు న్నాయి. మహిళలు ఉదయానే లేచి భక్తిశ్రద్ధలతో పూజలు ప్రారంభించారు. వరలక్ష్మీ వ్రతం అనేది హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగ. వరలక్ష్మీ దేవి విష్ణుమూర్తి భార్య, లక్ష్మీదేవి అవతారంగా భావిస్తారు. ఈ రోజున స్త్రీలు ఉపవాసం ఉండి, వరలక్ష్మీ దేవిని భక్తితో పూజిస్తారు. తమ కుటుంబసభ్యుల ఆరోగ్యం, సుఖం కోసం దీవెనలు కోరుకుంటారు.

## పులివెందుల జడ్పీటీసీని గెలుచుకుని రండి

### - టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు



కడప: పులివెందులజడ్పీటీసీని కూటమి నేతలంతా కలిసి ఒక సంకల్పంతో గెలుచుకుని రావాలని..తానుపులివెందులఅభివృద్ధిపై ప్రత్యేకదృష్టి సారిస్తా నని సీఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికపై టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివా సరెడ్డి ఇతర 40 మంది నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణాజలాలు అందించి పంటలను కాపాడామన్నారు. ఇప్పుడు జడ్పీటీసీని గెలుచుకురండి.. పులివెందుల అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టి జగన్ చేయని విధంగా అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అందిస్తున్న పథకాలను జనంలోకి తీసుకెళ్లాలన్నారు.

## రాహుల్ గాంధీకి శశి థరూర్ సపోర్ట్..

### ఓట్ల వివాదంపై గళమెత్తిన కాంగ్రెస్

భారత రాజకీయాల్లో ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. కేరళ తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ చాలా రోజుల తర్వాత రాహుల్ గాంధీకి బహిరంగంగా మద్దతు (రాష్ట్రజీబష్త్రతి ఎష్ట్రజీతీనీనీతీ ఃజీఇఎబ ఖీజీష్ట్రబీశ్రీ ఉజీనిటష్ట్రతి) ప్రకటించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, ఎన్నికల కమిషన్ కుమ్మక్కై ఓట్ల చోరీ చేసిందన్న రాహుల్ గాంధీ ఆరోపణలకు థరూర్ సపోర్ట్ ఇచ్చారు. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీలో ఐక్యతను సూచిస్తుందా లేక కొత్త వివాదానికి దారి తీస్తుందా అనేది మాత్రం ఆసక్తికరంగా మారింది.

**ఎన్నికల కమిషన్‌పై సంచలన వ్యాఖ్యలు:** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ గాంధీ, గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ, ఎన్నికల కమిషన్ కలిసి 2024 ఎన్నికలను రిగ్గింగ్ చేశాయని, దీని వల్ల ప్రజాస్వామ్యం బలహీనపడుతోందన్నారు. మన రాజ్యాంగం ఒక వ్యక్తి-ఒక ఓటు సూత్రంపై నడుస్తుంది. కానీ, ఓటర్ల జాబితాలో నకిలీ పేర్లు, అసాధారణ ఓటింగ్ శాతం పెరుగుదల, ఎన్నికల కమిషన్ పక్షపాతం వంటి అంశాలు ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు.మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త ఓటర్ల సంఖ్య అసాధారణంగా పెరిగిందని, కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల సంఖ్య జనాభా కంటే ఎక్కువగా ఉందని ఆయన ఆరోపించారు. సాయంత్రం 5 గంటల తర్వాత ఓటింగ్ శాతం హఠాత్తుగా పెరగడం, కానీ పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలు లేకపోవడం వంటి అంశాలు సందేహాలను రేకెత్తిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అభిప్రాయ సేకరణలు, ఎగ్జిట్ పోల్స్ తప్పుగా ఉండటం, మీడియా సృష్టించిన వాతావరణం కూడా ఈ సందేహాలను మరింత బలపరుస్తున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**శశి థరూర్ మద్దతు: ఊహించని ట్విస్ట్ :** ఈ క్రమంలోనే శశి థరూర్ రాహుల్ గాంధీ ఆరోపణలకు మద్దతు ప్రకటించడం కాంగ్రెస్ పార్టీలోనే కాక, రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యం కలిగించింది. గత కొన్ని నెలలుగా థరూర్ పార్టీ



హైకమాండ్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశంసించడం, అత్యవసర పరిస్థితిని విమర్శించడం వంటి అంశాలతో ఆయన కాంగ్రెస్‌లో విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రాహుల్ గాంధీ ఆరోపణలకు థరూర్ మద్దతు ఇవ్వడం కీలక పరిణామంగా భావించవచ్చు.ఎన్నికల కమిషన్ ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫాం చీలో థరూర్ ఇలా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం మన దేశ ఆత్మ. దాన్ని నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక మోసం ద్వారా నాశనం చేయడానికి అనుమతించకూడదు. రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై పూర్తి దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్‌పై ప్రతి ఆరోపణలు రాహుల్ గాంధీ ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ ఓటమి నిరాశలో ఇలాంటి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తోందని బీజేపీ నాయకులు అన్నారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పనిచేస్తోందని, కాంగ్రెస్ ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమని వారు ఆరోపించారు. ఈ వివాదం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది.

## ద్వజారోహనతో ప్రారంభమైన ఆరాధన మహోత్సవాలు..

### -గోపూజ, అశ్వ పూజలు చేసిన.. శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు -స్వర్ణ కవచాలతో బృందావన అలంకరణ




మంత్రాలయం, ఆగస్టు 8,(శ్రీచక్ర) : పవిత్ర ధార్మిక క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో 354 వ సప్త ఆరాధన మహోత్సవాలకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు శుక్రవారం సాయంత్రం ద్వజారోహన చేసి ఉత్సవాకు అంకురార్పణం చేశారు. అనంతరం గోపూజ, అశ్వ పూజ, లక్ష్మీ పూజలు నిర్వహించారు. అలాగే యోగీంద్ర కళామంటపలో శ్రీ





రాఘవేంద్రస్వామి చిత్రాన్నికి ప్రత్యేక పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం శ్రీ మఠం ప్రధాన కార్యాలయంలో వివిధ శాఖలకు సంబంధించిన కార్యాలయాలలో లక్ష్మీ పూజలు నిర్వహించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి 354 సప్త ఆరాధన మహోత్సవాలు సందర్భంగా ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మూల బృందావనాన్నికి విశేష పంచామృతాభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం మూల బృందావనాన్నికి స్వర్ణ, నవరత్న కవచాలతో విశేషంగా అలరించి, ప్రత్యేక పుష్పాలతో కమనీయంగా అలంకరించారు. అలాగే బృందావనం ముందు ఉన్న రాతి స్థంబాలకు దాతలు సమర్పించిన స్వర్ణ కవచాలను అలంకరించారు. శ్రీ మఠంలో కొలువు తీరిన పూర్వపు పీఠాధిపతుల బృందావనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్యులు, ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు, ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ఇంజనీర్ సురేష్ కోనాపూర్, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, కుర్డీ జయతీర్థాచార్ తదితర మఠం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సంపాదకీయం

## భారత్ పైనే ఎందుకు కోపం

అమెరికా అధ్యక్షుడు డొనల్డ్ ట్రంప్ మరో 25 శాతం అదనపు సుంకాలు విధించారు. దీంతో ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలతో కలిపి మొత్తం సుంకాలు 50 శాతం కానున్నాయి.అదనపు సుంకాలకు ఆదేశాలిస్తూ, "భారత ప్రభుత్వం ఇప్పటికీ రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంటోంది"అని వైట్‌హౌస్ పేర్కొంది. అందుకే అదనపు సుంకాలు విధించినట్లు తెలిపింది.ఈ అదనపు సుంకాలు ఆగస్ట్ 27 నుంచి అమల్లోకి వస్తాయి.రష్యా నుంచి చమురు కొనుగోళ్లలో భారత్ కంటే చైనా ముందున్నప్పటికీ, ప్రత్యేకంగా భారత్‌నే అమెరికా ఎందుకు లక్ష్యం చేసుకుందనేదే ఇక్కడి ప్రశ్న. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహానికి ఇతర అనేక కారణాలున్నాయని నిపుణులు భావిస్తున్నారు.అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల సమూహం బ్రిక్స్. ఇందులో భారత్, చైనా, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇరాన్, ఇథియోపియా, ఇండోనేషియా, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ భాగస్వాములుగా ఉన్నాయి.ఈ దేశాలన్నీ డాలర్‌పై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని భావిస్తున్నాయి. అది అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మింగుడుపడడం లేదు. బ్రిక్స్ దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తామంటూ ఎప్పటికప్పుడు బెదిరిస్తూ వస్తున్నారు.బ్రిక్స్ దేశాలు తమ సొంత కరెన్సీని తీసుకొస్తే, అమెరికాతో వాణిజ్యానికి వీడ్కోలు పలికేందుకు కూడా సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించిన నాటి నుంచి చమురును రూబుల్స్(రష్యన్ కరెన్సీ)లో చైనా కొనుగోలు చేస్తోంది .యూఎస్ కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ ప్రకారం, 2022లో అంతర్జాతీయ వాణిజ్యంలో దాదాపు సగభాగం అమెరికన్ డాలర్లలోనే జరిగింది. డాలర్ ద్వారానే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికా ఆధిపత్యం చెలాయిస్తోంది.ఫోర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఇంటర్నేషనల్ బిజినెస్ అండ్ జియోపాలిటిక్స్ ప్రొఫెసర్ ఫైసల్ అహ్మద్, బ్రిక్స్ అంతకంతకూ విస్తరిస్తోందని భావిస్తున్నారు.ఇప్పుడు ఇరాన్ కూడా ఇందులో భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఈ దేశాల మధ్య స్థానిక కరెన్సీ గురించి చర్చ జరుగుతోంది. దాని గురించే అమెరికా భయపడుతోంది. వీళ్ల బలంగా ఉంటే డాలర్ బలహీనపడుతుంది. మరిన్ని సుంకాలు విధిస్తే, ఆర్థిక వ్యవస్థకు హాని కలుగుతుంది. అప్పుడు అమెరికా ఆధిపత్యం అలాగే కొనసాగుతుంది" అని ఆయన అన్నారు.మరోవైపు, థింక్ ట్యాంక్ అయిన గేట్‌వే హౌస్‌లో ఫెలోగా ఉన్న నైనిమా బసు "బ్రిక్స్‌లోని ఇతర దేశాలు చాలా మార్పులు తీసుకురావాలనుకుంటున్నాయి, కానీ భారత్ అలసత్వ వైఖరి కారణంగా వారు అలా చేయలేకపోతున్నారు. అమెరికాతో సంబంధాల కారణంగా భారత్ బ్రిక్స్‌ను బలహీనపరుస్తోందని పదేపదే ఆరోపణలు ఎదుర్కొంటోంది" అన్నారు."అమెరికాపై కేవలం భారత్ ఒక్కటే కాదు, ఇతర బ్రిక్స్ దేశాలు కూడా ఆధారపడ్డాయి. అయినా, అమెరికా నుంచి భారత్ ఇలాంటి సుంకాలను ఎదుర్కొంటోంది" అని తెలిపారు.అమెరికా చాలా ఏళ్లుగా భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. అధ్యక్షుడు ట్రంప్ మొదటి పదవీకాలంలోనూ ఈ ప్రయత్నాలు జరిగాయి, కానీ ఫలించలేదు.వాణిజ్య ఒప్పందం అమెరికాకు భారత మార్కెట్లను తెరుస్తుందని ట్రంప్ విశ్వసిస్తున్నారు, కానీ కొన్ని అంశాలపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.భారత్, అమెరికా మధ్య వ్యవసాయ వాణిజ్యం దాదాపు 8 బిలియన్ డాలర్లు(అంటే సుమారు 70 వేల కోట్ల రూపాయలు). భారత్ బియ్యం, సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేస్తుంది. అమెరికా నుంచి డ్రైఫ్రూట్స్, యాపిల్స్, పప్పుధాన్యాలను దిగుమతి చేసుకుంటోంది.అమెరికాకు రాయితీలు కల్పిస్తే, ఇప్పుడున్న మాదిరిగా ఎం.ఎస్.పీ (కనీస మద్దతు ధర)కు రైతుల వద్ద నుంచి పంట ఉత్పత్తులను కొనుగోలు చేయలేమని, ఇది దేశంలో పెద్ద సమస్యగా మారొచ్చని నిపుణులు భావిస్తున్నారు.షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నారు. ఆగస్ట్ 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ ఈ పర్యటన జరగనుంది.గతేడాది అక్టోబర్‌లో, రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ అయ్యారు.2025 జూన్‌లో, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా బీజింగ్‌లో పర్యటించారు. ఆ తర్వాత విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ కూడా చైనా వెళ్లారు.భారత్, చైనా ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని జామియా మిలియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ విభాగ ప్రొఫెసర్ రేష్మీ కాజీ అన్నారు.''ఏదైనా దేశం అమెరికాను సవాల్ చేస్తోందంటే, అది చైనానే. ఒకప్పుడు ఈ ప్లేస్‌లో రష్యా ఉండేది. కానీ ఇప్పుడు చైనాతోనే అమెరికాకు అతిపెద్ద ముప్పు. చైనాను ఎదుర్కోవాలంటే అమెరికాకు భారత్ అవసరం.""భారత్, చైనా మధ్య కైలాష్ మానసరోవర్ యాత్ర మళ్లీ మొదలైంది. ప్రధాని మోదీ చైనా పర్యటన తర్వాత, బీజింగ్ – దిల్లీ మధ్య ప్రత్యక్ష విమాన సర్వీస్ కూడా ప్రారంభం కావొచ్చని అనుకుంటున్నా. చైనా ఎప్పటి నుంచో ఇది కోరుతోంది. రానున్న రోజుల్లో వీసా పరిమితులను కూడా ఎత్తేయచ్చు'' అని నైనిమా బసు అన్నారు.'ఇదంతా అమెరికాకు మింగుడుపడడం లేదు, రష్యా నుంచి చమురు కొంటున్నారంటూ సాకులు చెబుతోంది. ఒకవేళ రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపేస్తే భారత్‌పై అమెరికా సుంకాలు విధించదా?" అని ఆమె ప్రశ్నించారు.'ప్రధాని మోదీ అమెరికా వెళ్లిన సమయంలో, ట్రంప్ భారత్‌ను టారిఫ్ కింగ్ అని సంబోధించారు. అందువల్ల సుంకాలు విధింపును నిలువరించడం కష్టం. అయితే, దానిని కనీసం పరిమితుల్లోపు ఉంచొచ్చు" అని ఆమె అన్నారు.భారత్ విషయంలో ఈసారి ట్రంప్ కఠినంగా ఉన్నట్లు కనిపిస్తున్నారు. గత పదవీ కాలంలో కాస్త మృదువుగా వ్యవహరించినట్లు కనిపించారు.భారత్, పాక్ మధ్యన తన వల్లే కాల్పుల విరమణ జరిగినట్లు ట్రంప్ పదేపదే చెప్పుకుంటున్నారు, అయితే భారత్ మాత్రం కాల్పుల విరమణలో ప్రధాని మోదీ తనకు కొంత క్రెడిట్ ఇవ్వాలని, లేదంటే కనీసం ఒక ఫోన్ కాల్ అయినా చేయాలని ట్రంప్ కోరుకున్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం

**విశేషంగా ఆకట్టుకున్న అష్టలక్ష్మీ మండపం**





తిరుచానూరు,ఆగష్టు08 (శ్రీచక్ర):తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. ఈ పర్వదినాన అమ్మవారు బంగారు చీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులను చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోత్తర శత నామావళి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రోజా, చామంతి, మల్లె, సంపంగి, తులసి, పన్నీరు ఆకు, మరువము, తామరపూలు, వృక్షి వంటి సాంప్రదాయ పుష్పాలతో అమ్మవారిని ఆరాధించారు.ఈ సందర్భంగా అమ్మవారిని 9 గ్రంథులతో(నూలుపోగు) అలంకరించారు. ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు. భవిష్యోత్తర పురాణంలో వ్యాస భగవానుడు వరలక్ష్మీ వ్రతం పూజావిధానాన్ని, మహత్యాన్ని తెలియజేశారని ఆలయ అర్చకులు శ్రీ శ్రీనివాస ఆచార్యులు తెలిపారు. పూర్వం శంకరుడు పార్వతిదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్ఠత, ఆచరించవలసిన విధానాన్ని తెలియ చేసినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. త్రేతాయుగంలో కుండలినీ నగరంలో నివసించిన చారుమతి అనే భక్తురాలు వరలక్ష్మీ నోము ఆచరించి పొందిన ఫల ప్రదాన్ని ఈ సందర్భంగా వివరించారు. సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మీ ప్రీతితో తిరుచానూరులో శ్రీ పద్మావతీ అమ్మవారు అవతరించారని, వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. తరువాత 12 రకాల వివిధ నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. అనంతరం మహా మంగళ హారతితో వరలక్ష్మీ వ్రతం ముగిసింది.ఈ సందర్భంగా టిటిడి ఈవో జె.శ్యామల రావు మీడియాతో మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు చెప్పారు.ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడికి అమ్మవారి ప్రసాదాలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో వ్రతంలో పాల్గొన్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, తదితర ఏర్పాట్లు చేశామన్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు వీక్షించేలా ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందించామన్నారు. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా టిటిడికి చెందిన 52 ఆలయాల్లో 8 లక్షల గాజులు, 1.60 లక్షల కంకణాలు, 1.60 లక్షల పసుపు దారాలు, 1.60 లక్షల కుంకుమ ప్యాకెట్లు, లక్ష్మీ అష్టోత్తర శతనామావళి పుస్తక ప్రసాదాలను అందించామన్నారు. భక్తులను విశేషంగా అకట్టుకున్న వ్రత మండపంటిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఆస్థాన మండపంలో ఏర్పాటు చేసిన వ్రత మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. 40 మంది సిబ్బంది, 3 టన్నుల సంప్రదాయ పుష్పాలు, ఆరు రకాల 30 వేల కట్ ఫ్లవర్స్ తో మూడు రోజుల పాటు శ్రమించి అమ్మవారి ఆలయం, ఆస్థాన మండపం, వ్రత మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఇందులో బత్తాయి, ఆపిల్ వంటి ఫలాలు, వివిధ సంప్రదాయ పుష్పాలతో వ్రత మండపాన్ని అద్భుతంగా రూపొందించారు. మండపంపైభాగంలో గజ లక్ష్మీ అమ్మవారు, కింది భాగంలో రెండు వైపుల ఐరావతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆస్థాన మండపాన్ని అష్టలక్ష్మీ మూర్తులతో, రోజాలు, తామరపూలు లాంటి రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. చెన్నైకి చెందిన దాత విరాళంతో పుష్పాలంకరణ చేపట్టామని ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. భక్తులందరూ వ్రతాన్ని వీక్షించేందుకు వీలుగా ఆస్థాన మండపంలో, పుష్కరిణి వద్ద, వాహన మండపం వద్ద, ఫ్రైడే గార్డెన్స్, తొలప్ప గార్డెన్ వద్ద కలిపి 5 ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.స్వర్ణరథోత్సవం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, జి.భానుప్రకాశ్ రెడ్డి, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ దివాకర్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, హెచ్‌డిపిపి సెక్రటరీ శ్రీరాం రఘునాథ్, విజివోలు సురేంద్ర, రాంకుమార్ , ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్, శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన పాలన.

**సంక్షేమం ,అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది**
**క్రేన్ సహాయంతో భారీ గజమాలతో మంత్రి సుభాష్ , చంద్రశేఖర్ ని సత్కరించిన సర్పంచ్ తనయుడు నాగేంద్ర**
**బంధనపూడిలోపలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి సుభాష్**





కాజులూరు, ఆగస్టు 8( శ్రీచక్ర)సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందించటంతో పాటు, అధికారులు ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బందనపూడి గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే రూ. 4.5 లక్షలతో చెత్త నుంచి సంపద తయారు చేసే(ఎస్ డబ్ల్యు పి సి) షెడ్డు, రూ.4.28 లక్షలతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైను ను మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం తగిన నిధులు వెచ్చించి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ సమపాళ్లలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని సుభాష్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండలం బంధనపూడి గ్రామంలో సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ ఆధ్వర్యంలో సుమారు 62 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆర్ బి కె కేంద్రం, గ్రామ సచివాలయాన్ని స్థానిక కూటమి నేతలతో కలిసి మంత్రి సుభాష్ , జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. తొలిత మంత్రి గ్రామంలోకి రాగానే భారీ ఎత్తున బాణసంచాకాల్చి తీన్మార్ తో స్వాగతం పలికి సర్పంచ్ తిరుమలవేణి స్వగృహం వద్ద ఆయన కుమారుడు దేగల నాగేంద్ర ఏర్పాటు చేసిన భారీ గజమాలను క్రేన్ సాయంతో మంత్రి సుభాష్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ , నాగేంద్ర లను ఘనంగా సత్కరించారు.అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం ఆర్బీకే కేంద్రాలను ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా రాష్ట్ర ఆర్థికంగా అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ అన్నిటిని అధికమించి 1200 కోట్లతో గుంతల రహదారులను నిర్మించి పూర్తి చేశామని పేర్కొన్నారు అలాగే కొత్త పెన్షన్లు కానీ ఇవ్వలేదని మన మంచి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త పెన్షన్లు ఇవ్వడం తోపాటు కొత్త రేషన్ కార్డులు ఇవ్వటానికి ప్రభుత్వం చర్యలు చేపతుందన్నారు. సచివాలయాల్లో స్టాప్ యువత ఉండటం కారణంగా బాధ్యతగా పనిచేస్తున్నారని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా కితాబు ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ అమలులోభాగంగా ఒక్కొక్కటి అమలు చేస్తూ తమ ప్రభుత్వం సగౌరవరంగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం పట్ల వైసీపీ ఓర్చుకోలేక లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఇది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వెళుతుంటే ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. పి ఫోర్ విధానంతో జనజీవనం సాగించలేని నిరుపేదలను గుర్తించి వాళ్ళ జీవితాల్లో వెలుగు నింపేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు.ప్రజల మౌలిక సదుపాయాలు తీర్చేందుకుగాను నిధులు వెచ్చించి, ప్రజా ప్రతినిధులు, అధికారుల ద్వారా మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఏడాది కాలంలోనే రూ.125 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా సాగుతుందన్నారు.

# పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక పరిశీలకుడిగా బివి.జై నాగేశ్వర్ రెడ్డి,





ఎమ్మిగనూరు, ఆగస్టు, 8( శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి టీడీపీ తరపున పులివెందుల జడ్పిటిసి ఉపఎన్నికల పరిశీలకుడిగా వెళ్లారు. మంత్రి సవితమ్మతో కలిసి పులివెందులకు వెళ్లిన బివి. జై నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సవితమ్మ ఇద్దరు కలిసి టీడీపీ నేత బీటెక్ రవితో టిడిపి పార్టీ ప్రచార కార్యక్రమాలపై చర్చించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ లతా రెడ్డి గెలుపే ధ్యేయంగా అనుసరించాల్సిన వ్యూహాలపై పులివెందుల టిడిపి నేతలతో సమాలోచనలు చేశారు.

# వలస కూలి విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి,



పెద్దకడుబూరు, ఆగస్టు, 8 (శ్రీ చక్ర) :- పెద్దకడుబూరు పరిధిలోని జాలవడి గ్రామానికి చెందిన జంపాపురం పులిగప్ప కుమారుడైన కురువ ఆంజనేయులు బతుకుతెరువు కోసం హైదరాబాదుకు వెళ్లి అక్కడ కూలీ పనిచేస్తూ ఉండగా ఆకస్మికంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఆకస్మికంగా మృతి చెందడం జరిగినది. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తికి ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబమంతా శోకసంద్రంలో కన్నీరు మున్నిరుగ విలపించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మృతి చెందాడు అన్న విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బి.రామన్న మృతుని భార్యకు మట్టి ఖర్చులకు 5000 రూపాయలను ఆర్థిక సాయం అందజేయడం జరిగినది.

# పుష్కరిణి ,వాగీశ్ , కవీంద్ర తీర్థుల నూతన భవనాలను ప్రారంభించిన పీఠాధిపతులు






మంత్రాలయం , ఆగస్ట 8,(శ్రీచక్ర) :శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ సప్తరాతరోత్సవాలను పురస్కరించుకొని బృందావన గార్డెన్ సమీపంలో బెంగళూరుకు చెందిన రాఘవేంద్ర స్వామి భక్తులు ప్రకాష్ శెట్టి దంపతులు రూ.3 కోట్లతో నిర్మించిన పుష్కరిణి (కోనేరు )ను మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు ప్రారంభించి , కోనేరు కు ప్రత్యేక పూజలు చేశారు .అలాగే సంస్కృత విద్యా పాఠశాల ముందు భాగంలో రాఘవేంద్ర స్వామి మఠం నిధులతో నిర్మించిన వాగీశ్ , కవీంద్ర తీర్థులు నిలయం భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి , శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మఠం ఏఏఓ మాధవ్ శెట్టి , మేనేజర్ వెంకటేష్ జోషి ,ఇంజినీర్ సురేష్ కోనపూర్ , కాంట్రాక్టర్లు శ్రీనివాసులు , మఠం అధికారులు పాల్గొన్నారు.

# పెట్టుబడి యాప్ ల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాలు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**మీ డబ్బు, మీ భద్రత జాగ్రత్తగా వ్యవహరించండి**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, ఆగస్టు 8 (శ్రీచక్ర): ఇటీవల "మార్కెట్ మాస్టర్ ", "హుగె ", "షేర్ బోస్టర్ ", "క్విక్ ప్రాఫిట్ ", "స్టాక్ విజార్డ్ " వంటి పెట్టుబడి యాప్ లు, సోషల్ మీడియా, టెలిగ్రామ్ గ్రూపులు, వాట్సాప్ ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలను సైబర్ నేరగాళ్ళు మోసం చేస్తున్న ఘటనలు జిల్లాలో ఇటీవల వెలుగులోకి వచ్చాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు. అధిక లాభాలు వస్తాయనే ఆశ చూపిస్తూ ఈ యాప్ ల ద్వారా లక్షల రూపాయలు వసూలు చేసి అనంతరం మూసివేస్తున్నారు. మోసం చేసే విధానం యాప్ ల ద్వారా '100% లాభం, రోజుకి 3-5% రిటర్న్స్' వంటి వాగ్దానాలు.మొదట్లో చిన్న మొత్తాలపై లాభాలు చూపించి నమ్మకాన్ని కల్పించడం. ఆ పై పెద్ద మొత్తాలను డిపాజిట్ చేయమని ఒత్తిడి చేయడం. డబ్బు పంపిన తరువాత యాప్ లేదా వెబ్సైట్ పనిచేయకపోవడం. మోసగాళ్లు విదేశీ నంబర్లు, ఫేక్ కైస్ డాక్యుమెంట్లు ఉపయోగించడం. జిల్లా ఎస్పీ సూచనలు:పెట్టుబడులు చేసే ముందు సంబంధిత కంపెనీ లేదా యాప్ సెబి /ఆర్బీ గుర్తించిందా అనే దాని పై పరిశీలించాలి. 100% లాభం, నష్టమేం ఉండదు' వంటి ప్రకటనలు మోసపూరితమవే.టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే పెట్టుబడి సూచనలను పూర్తిగా నమ్మవద్దు. ఎటువంటి అనధికారిక లింకులు లేదా యాప్ లలో డబ్బులు ట్రాన్స్ఫర్ చేయవద్దు. ఉదాహరణ1:కర్నూలు నగరానికి చెందిన ఒక మహిళ "షేర్ బూస్టర్ " అనే యాప్ ద్వారా రూ. 1 లక్ష 20 వేలు పెట్టుబడి పెట్టింది. టెలిగ్రామ్ గ్రూపు ద్వారా ఒక బ్రోకర్ సూచనలతో డిపాజిట్ చేసిన తర్వాత యాప్ ఎర్రర్ చూపించడంతో మోసపోయారు. ఉదాహరణ2: కర్నూలుకు చెందిన ఒక మహిళ "హుగె " అనే యాప్ ద్వారా రూ. 90 వేలు పెట్టుబడి పెట్టింది. స్పెషల్ ప్లాన్ ద్వారా నెల రోజుల్లో డబుల్ అవుతుందని చెప్పి డబ్బు వసూలు చేశారు. అనంతరం యాప్ మూసివేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక వేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్కు ఫిర్యాదు చేయాలి. అదేవిధంగాడబల్యూడబల్యూడబల్యూ .సైబర్ .గోవ్ .ఇన్ లో ఫిర్యాదు చేయాలి.ఈ తరహా మోసాల పై అప్రమత్తంగా ఉండండి. ఇతరులకు కూడా ఈ విషయాలను తెలియజేయండి. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతుంటారు, కాబట్టి ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# వ్యభిచార గృహాలపై పోలీసుల దాడులు

## 13 మంది పురుష, మహిళలు అరెస్ట్ 4 వ పట్టణ సీఐ విక్రమ్ సింహ వెల్లడి



కర్నూలు, ఆగస్టు 8 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యభిచార గృహాలపై పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. నాలుగో పట్టణ సీఐ బి వి విక్రమ సింహా మరియు సిబ్బందితో కలిసి వ్యభిచార స్థావరాలపై దాడులు 8 మంది మగవాళ్లు, 5 మంది ఆడవాళ్లను మొత్తం 13 మందిని అదుపులోకి తీసుకొని వారిని అరెస్ట్ చేశారు. వారిపై కేసు నమోదు చేశారు. అనంతరం వారిని రిమాండ్ కు తరలించినట్లు నాలుగో పట్టణ సీఐ బివి విక్రమసింహా తెలిపారు. కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని నెలలుగా గుట్టు మట్టుగా వ్యబిచారం జరుగుతుందన్న సమాచారం మేరకు కర్నూలు ఎస్పీ, కర్నూలు డీఎస్పీ ఆదేశాల మరకు నాలుగవ పట్టణ ఇన్స్పెక్టర్ విక్రమ సింహ, మరియు చంద్ర శేఖర్ రెడ్డి, ఎస్ ఐ , మోహన్ కిశోరు రెడ్డి, ఎస్ ఐ మరియు తన సిబ్బందితో కర్నూలు నగరంలోని గుత్తి పెట్రోల్ సమీపంలో గల ఒక ఇంటి నందు రైడ్ చేయగా, వారిని విచారించగా అందులో అనుమానస్పదంగా కొందరు ఆడవాళ్లు, మగవాళు ఉండడం గమనించి, విజయవాడ, అనంతపురం, నంద్యాల మరియు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి అమ్మాయిలకు మరియు స్త్రీ లకు మాయమాటలు చెప్పి, వారిని వ్యబిచార రొంపి లోకి దింపి, వారితో వ్యభిచారం చేయిస్తూ వారిపై వచ్చే ఆదాయం ను ఒక వనరు గా ఉపయోగించు కొంటూ, యువకులను మరియు వివాహితులను తమ దగ్గర ఉండే అమ్మాయిల ఫోటో లను పంపి, వారిని ఆకర్షిస్తూ వారి జీవన ప్రమాణాలను దెబ్బ తీయడమే కాక, కుటుంబ కలహా లకు కారణమవుతున్నందున. వ్యభిచార నిర్వాహకులయిన మరియు విటులను ఆరెస్టు చేసి వారి వద్ద నుండి 6 మొబైలు ఫోన్ లను, కొంత నగదు, కండోమ్స్ లను స్వాదీన పరచుకోవడమైనది మరియు 8 మంది బాధిత స్త్రీ లకు కౌన్సెలింగ్ నిచ్చి, వారిని తమ తమ ఊర్లకు పంపడమైనది. ఆరెస్టు కాబడిన నిర్వాహకులు అల్ల మధుసూదన, కల్లూరు, కర్నూలు, షేక్ అబ్దుల్ రజాక్, మద్దూర్ సుబ్బారెడ్డి నగర్, నందికొట్కూరు, కర్నూలు, ఆరెపోగు శేఖర్, షరీన్ నగర్, కర్నూలు, ఆరిగెల శ్రీనివాసులు, ఆర్ ఎస్ రంగ పురం, బేతంచెర్ల మండలము, డోన్ తాలుకా, పలం సుజాత, బాలాజీ నగర్, కర్నూలు, గుగుల్లోజ్ సైలు, సంతోష్ నగర్, కర్నూలు, షేక్ మబ్బున్ని, ఈద్గా నగర్, బనగానపల్లె, నంద్యాల జిల్లా, పులిపాక లక్ష్మి. హనుమాన్ నగర్, విజయవాడ, ఆన్యం నారాయణమ్మ లి/నీ పోలి రెడ్డి, 60సం. బాలాజీ నగర్, కర్నూల్. ఆరెస్టు కాబడిన విటులు కురువ రవి బాబు, బింగి బాల అంకన్న, జయకృష్ణ, మిటాయి పరశు రామ్ లాల్. ప్రజలకి ముఖ్య విజ్ఞప్తి ఏమనగా ఇటువంటి వ్యభిచార వ్యవహారాలు నిర్వహించడానికి నిర్మానుష ప్రాంతాలలో తాము ఒక ఫ్యామిలీ గా ప్రజలను మరియు ఇంటి యాజామనులను నమ్మించి వారి ఇండ్ల ను బాడుగ కు తీసుకొని అమ్మాయిల మరియు స్త్రీ లను తెచ్చుకొని ఇటువంటి వ్యభిచార కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని, ప్రజలకు ఇటువంటి సమాచారం ఏదయినా తెలిసిన యెడల అట్టి సమాచారం ను డైల్ 112 గానీ, లేదా 91211 01062 కు ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వవలసినదిగా సీఐ కోరారు.

# పండుగలు సమైక్యతకు నిలయాలు

**తి.తి.దే డాక్టర్ మల్లు వేంకటరెడ్డి • అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం**





కోవెలకుంట్ల, ఆగస్టు 8 (శ్రీచక్ర): సమాజంలో సోదర భావాన్ని నెలకొల్పి, సమైక్యతను పెంచేవి పండుగలేనని, ప్రతి వ్యక్తి పండుగల యొక్క పరమార్ధాన్ని తెలుసుకున్నప్పుడు సమాజంలో శాంతి సౌఖ్యాలు నెలకొంటాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి కోవెలకుంట మండలం రేవనూరు గ్రామంలోని శివాలయం నందు నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సామూహిక గోపూజ మరియు వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. గత మూడు రోజులుగా జయదేవానంద స్వామి శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై వారు చేసిన ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎస్.సంజీవరెడ్డి, సర్పంచ్ సరస్వతమ్మ, భజన మండలి సభ్యులు ఇ. వెంకట సుబ్బారెడ్డి, పి. శంకర రెడ్డి, ఎస్.శివరామిరెడ్డి, ఎస్. హనుమంత రెడ్డి, ఎస్. లక్ష్మి కాంతరెడ్డి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.ఉసేనయ్య, యం. నాగమల్లేశ్వర రెడ్డి, ఎస్ సుధాకర్ రెడ్డి, ఎ. జయరాం రెడ్డి, ఇ. పురుషోత్తం రెడ్డి, జయమ్మ, ఎస్.రమాదేవితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ డిఎం విద్యా సంస్థ ఆధ్వర్యంలో డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ రూపకల్పన :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ఆగస్టు 8 (శ్రీచక్ర): కర్నూలు ట్రిపుల్ ఐటీ డిఎం విద్యా సంస్థ ఆధ్వర్యంలో డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ రూపకల్పన కు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ట్రిపుల్ ఐటీ డిఎం ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ కు సంబంధించిన ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తక్షణ వైద్య సదుపాయం అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. ఘటనా స్థలంలోనూ, ఆసుపత్రికి వెళ్తున్న సమయంలోను రోగుల పరిస్థితిని వైద్యులు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేసి, వైద్య సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు..ఈ వ్యవస్థ వైద్యులు, ఆసుపత్రుల మధ్య రియల్ టైం కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పరుస్తుందన్నారు. అత్యవసర హెచ్చరికలు, గ్రీన్ ఛానల్ సమయంలో అంబులెన్స్ కు రూట్ క్లియర్ చేసేందుకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. కర్నూలు ట్రిపుల్ ఐటి డిఎం ప్రొఫెసర్లు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ వ్యవస్థను రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రదర్శనను పరిశీలించి, త్వరలోనే పూర్తిస్థాయిలో ఈ వ్యవస్థను రూపొందించాలని కలెక్టర్ ట్రిపుల్ ఐటీ డిఎం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థను రూపొందిస్తున్న ట్రిపుల్ ఐటీ డిఎం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ కె కృష్ణ నాయక్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. రవికుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పదేళ్ల బాలుడికి అరుదైన క్లోమ సమస్య

**పాంక్రియాస్‌లో ఎక్కువ సంఖ్యలో రాళ్లు వాటివల్ల ఉబ్బిపోయిన పాంక్రియాస్ పైపు ఫ్రేస్ ప్రొసీజర్‌తో సమస్య తగ్గించిన కిమ్స్ వైద్యులు**




కర్నూలు, ఆగస్టు 08 (శ్రీచక్ర): పిల్లల్లో చాలా అరుదుగా కనిపించే సమస్య.. క్రానిక్ కాల్సిఫిక్ పాంక్రియాటైటిస్. అంటే దీర్ఘకాలం పాటు క్లోమంలో రాళ్లు ఏర్పడడం. ఇది దక్షిణ భారతదేశంలో ప్రతి లక్ష మంది పిల్లల్లో 126 మందికి మాత్రమే, అంటే 0.126% మందికే వస్తుంది. ఇలాంటి అరుదైన సమస్య కారణంగా తీవ్రమైన కడుపునొప్పి, జ్వరం, ఇతర సమస్యలతో బాధపడుతున్న రితిక్ అనే పదేళ్ల బాలుడికి కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యనిపుణులు ఫ్రేస్ ప్రొసీజర్ అనే శస్త్రచికిత్స చేసి సమస్యను పరిష్కరించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎస్.జె. జానకిరామ్, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ ఎం.శ్రీకాంతబాబు మీడియాకు తెలిపారు. రితిక్‌కు ఐదేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి ఈ సమస్య ఉంది. ఇది క్రమంగా పెరుగుతూ పోయే వ్యాధి దీనివల్ల పాంక్రియాస్ (క్లోమం)లో చాలా పెద్ద సంఖ్యలో రాళ్లు ఏర్పడతాయి. అవి హెడ్ ప్రాంతంలో ఎక్కువగా ఉంటాయి. మామూలుగానే క్లోమంలో హెడ్ ప్రాంతం పెద్దదిగా ఉంటుంది. బాడీ, టెయిల్ భాగాలు కాస్త చిన్నగా ఉంటాయి. మన శరీరానికి అవసరమైన ఇన్సులిన్ విడుదల చేయడం, అలాగే జీర్ణక్రియకు దోహదపడడం అనేవి క్లోమం ప్రధాన విధులు. అయితే, ఇలా రాళ్లు ఏర్పడడం, ఐదేళ్లుగా అవి అలాగే ఉండిపోవడంతో తరచు ఆ బాలుడికి విపరీతమైన కడుపునొప్పి వచ్చేది. దానికి ఎప్పటికప్పుడు స్థానికంగా ఉండే ఆస్పత్రులకు తీసుకెళ్లి చూపించేవారు. చివరకు ఒకానొక దశలో తమ వల్ల కాదని, హైదరాబాద్ తీసుకెళ్లిపోవాలని కూడా సూచించారు. కానీ వాళ్లు కర్నూలులోని కిమ్స్ ఆస్పత్రి గురించి తెలుసుకుని ఇక్కడకు తీసుకొచ్చారు. ఇక్కడ ముందుగా బాబుకు ఎంఆర్ఐ పరీక్ష చేసి, లోపల పరిస్థితి ఏంటన్నది పూర్తిగా తెలుసుకున్నాం. ఇలాంటి సమస్యకు ఫ్రేస్ ప్రొసీజర్ మాత్రమే చేయాలని నిర్ణయించాం. అయితే రోగి వయసు పది సంవత్సరాలే కావడంతో పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ ఎం. శ్రీకాంతబాబు సాయం కూడా తీసుకున్నాం. ఇద్దరం కలిసి ముందుగా బాలుడి పాంక్రియాస్‌ను తెరిచి, అందులో ఉన్న రాళ్లు అన్నింటినీ తొలగించాం. వాటితో పాటు కొంత కణజాలాన్ని (టిష్యూ) కూడా తీసేయాల్సి వచ్చింది. రాళ్లు ఏర్పడడంతో పైప్ బాగా ఉబ్బి ఉంది. ఆ రాళ్లను తొలగించిన తర్వాత అది సాధారణ స్థితికి చేరుకుంది. కొంత చిన్న పేగును కూడా అలాగే కత్తిరించి, తర్వాత ఈ రెండింటినీ కలిపి కుట్లు వేశాం. ఈ శస్త్రచికిత్స వల్ల బాలుడికి ప్రధానంగా నొప్పి అనేది పూర్తిగా తగ్గిపోతుంది. కానీ క్లోమం పనితీరు ఇంతకుముందులా సాధారణంగా ఉండదు కాబట్టి భవిష్యత్తులో మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువ. అలాగే ఏదైనా నూనె పదార్థం తిన్నప్పుడు ఆ నూనె కూడా మలంతో పాటు బొట్లుబొట్లుగా పడిపోయే అవకాశం (ఆయిల్ స్టూల్స్) ఉంటుంది. దానికి కూడా మందులు ఇచ్చాం. ఇది దీర్ఘకాలం పాటు పెరుగుతూ ఉండే వ్యాధి. అందువల్ల దీన్ని పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదు. రాళ్లు పూర్తిగా తొలగించడంతో నొప్పి మాత్రం పూర్తిగా పోతుంది. ఈ విషయాలన్నింటినీ బాలుడి తల్లిదండ్రులకు వివరంగా తెలిపి, అతడి విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించాం" అని డాక్టర్ జానకిరామ్, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ ఎం.శ్రీకాంతబాబు తెలిపారు. సాధారణంగా ఇలాంటి సంక్లిష్టమైన సమస్యలకు హైదరాబాద్, బెంగళూరు లాంటి పెద్ద నగరాల్లోనే చికిత్స చేయించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో కూడా అన్ని విభాగాల నిపుణులు, అత్యాధునిక సదుపాయాలు ఉండడంతో రాయలసీమ వాసులకు అనుకూలంగా ఉంది.

# ఉరుకుంద ఈవో విజయరాజు బదిలీ,



ఎమ్మిగనూరు, ఆగస్ట్, 8 (శ్రీ చక్ర):- కర్నూలు జిల్లా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న ఆలయ ఈవో విజయ రాజు ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఇటీవల ఆలయ అర్చకుడు సూసైడ్ చేసుకొని మృతి చెందాడన్న సమాచారం మేరకు ఈ బదిలీ జరిగినట్లు సమాచారం. ఆయన స్థానంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ గా కే. వాణిని నియమిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. శ్రావణమాస ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో తక్షణమే ఆలయ ఈవోగా కే.వాణిని వెంటనే బాధ్యతలు చేపట్టాలని ఆదేశించారు.

## అత్యంత వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు








భీమవరం ఆగస్టు 8 శ్రీ చక్ర మహిళలకు అత్యంత ప్రీతికరమైన పండుగ వరలక్ష్మి వ్రతం అని, శ్రావణమాసం లో రెండవ శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతాన్ని సామూహికంగా భీమవరం,వన్ టౌన్ లోని మావుళ్ళమ్మ గుడి సమీపంలో నంబులవారి వీధిలో అల్లు సూర్య పార్వతి స్వగృహం నందు నిర్వహించుకుంటున్నాని మహిళలు తెలిపారు. వ్రతం అనంతరం లలితా పారాయణం స్తుతించి, మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి, పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అయితా అంజలి, పద్మనాభుని కనకదుర్గ, నాగలక్ష్మి దీపిక, లోకం రమ్య,అన్నదాత వాసవి, నీరుకొండ బాల త్రిపుర సుందరి, తదితరులు పాల్గొన్నారు.

## 108 తమలపాకుల దండలతో బాల త్రిపుర సుందరి అమ్మవారికి అలంకరణ



భీమవరంఆగస్టు8 శ్రీచక్ర. వరలక్ష్మి వ్రతం శ్రావణ శుక్రవారం సందర్భం గా భీమవరం మెంటే వారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారికి 108 తమలపాకుల దండలతో (10 వేల తమలపాకులు) ప్రత్యేక అలం కరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో ఆలయ అర్చ కులు కొమ్ము శ్రీనివాస్ చే అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. దాతలు సూర్యనారాయణ, అరుణ దంపతులు, జగదీష్, భవ్యశ్రీ, రాజేష్ యాదవ్, కళ్యాణి దంపతులు, సహస్ర సాయి, దన్విత్ సాయి కృష్ణ, దన్విక ల సహకారంతో అమ్మవారికి కుంకుమ పూజలు చేసి 108 తమలపాకుల దండలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, బాలత్రిపుర సుందరి అమ్మవారి మహిళ బృందం పాల్గొన్నారు

## 9 నుంచి దేశభక్తిని ప్రేరేపించేలా జిల్లాస్థాయిలో పోటీలు




భీమవరం ఆగస్టు 8 శ్రీ చక్ర.74వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు దేశభక్తిని ప్రేరేపించేలా జిల్లాస్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నామని శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు. శుక్రవారంభీమవరంవెంకట్రామ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. దేశభక్తిని అన్ని వర్గాల్లో ప్రేరేపించేలా జిల్లాస్థాయిలో మహిళ సంఘాలు, విద్యార్థులకు, మెప్మా మహిళలకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. 11,12,13 తేదీల్లోపాఠశాల, కళాశాల విద్యార్థులకు పోటీలు జరుగుతాయని, గెలుపొం దిన వారికి 17న జరిగే ముగింపు వేడుకల్లో బహుమతులను అందజేస్తామని తెలిపారు. మరెన్నివివరాలకు 99123 22269 కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రమణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అమ్మవార్లకు ఊయల సేవ

శ్రీశైలం ఆగస్టు 8 శ్రీశైల మహాక్షేత్రంలో మధ్యాహ్నాన్నా నికి పౌర్ణమి ఘడియలు రావడంతో శుక్రవారం సందర్భంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించారు.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. కాగా లక్షకుంకు మార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చన జరిపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## బధిరోన్నత పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకల్లో అందరూ భాగస్వాములు కావాలి .. ఎమ్మెల్యే అంజిబాబు





భీమవరం ఆగస్టు 8 శ్రీ చక్ర భీమవరం శ్రీవెంకటేశ్వర బధిరోన్నత (మూగ చెముడు) పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకల్లో అందరూ భాగస్వాములు కావాలని, నా సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బధిరోన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, బధిర క్రీడాకారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న నిర్వహించబోయే 40వ వార్షికోత్సవ వేడుకలకు సహకారం అందించాలని కోరుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే అంజిబాబు కు వినతిపత్రాన్ని అందించారు. టిటిడి నిర్వహిస్తున్న ఈ పాఠశాలలో అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని, వారందరిని కూడా ఈ వేడుకల్లో సత్కరించుకోవడం గొప్ప విశేషమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. వార్షికోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు చెరుకువాడ రంగసాయి, అధ్యక్షులు సిహెచ్ తాతారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఈ పాఠశాలలోని పూర్వ విద్యార్థులు జీవనోపాధి సాగిస్తున్నారని అన్నారు. సెప్టెంబర్ 10వ తేదీన శ్రీ వెంకటేశ్వర బదిరోన్నత పాఠశాల 40వ వార్షికోత్సవాన్ని డిఎన్నార్ రామకృష్ణ సభ భవనంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సుమారు 400 మంది పాల్గొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో వేడుకల సభ్యులు గొట్టుముక్కల శ్రీనివాస్ రాజు, రామచంద్ర రావు, జి గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, జి అప్పల స్వామి, పొత్తూరి బాపిరాజు, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, కొప్పినిడి బాబీ, రెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.


## ఎస్ ఐ ఆర్ ను రద్దు చేయాలి




భీమవరం ఆగస్టు 8, శ్రీ చక్ర : ప్రత్యేక సమగ్ర సర్వే (బ తి తీ) పేరుతో కేంద్ర ప్రభుత్వ సపోర్టుతో కేంద్ర ఎన్నికల సంఘం చేస్తున్న ఓటర్ల జాబితా సవరణను రద్దు చేయాలని సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం ప్రకాశం చౌక్ లో నిరసన కార్యక్రమం చేశారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు ఇవ్వాలని, ఎన్నికల సంఘం చేస్తున్న సవరణను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం అడ్డకోలు నిర్ణయాలను వ్యతిరేకించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాలలో తన పెత్తనాన్ని కొనసాగించడం కోసం ప్రతిపక్షాల ఓటు బ్యాంకు ను తొలగించడం కోసం ఈ సవరణను ఆయుధంగా పెట్టుకుందని దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని అన్నారు. గతంలో ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటు గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డులను కూడా ఈ సవరణలో పరిగణనలోకి తీసుకోకుండా ఎక్కడ పుట్టావు ఎప్పుడు పుట్టావు ఆధారాలు ఏమిటి అనే పద్ధతుల్లో సర్వే నిర్వహించడం ఉన్న వాటర్ లను తొలగించడానికేనని స్పష్టం అవుతుందని అన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకుని బీహార్ లో జరుగుతున్న సర్వే ను ఆపాలని తీర్పు చెప్పింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేను దేశమంతా అమలు చేయాలని చూస్తుందని అన్నారు. ఒక ప్రక్క ఎన్నికల ప్రక్రియలో ఉన్న లోపాలపై చర్చ జరుగుతుండగా మరోపక్క సర్వే పేరుతో ఓటర్లను గందరగోళపరచడం, తొలగించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఒక స్వతంత్ర సంస్థగా కాకుండా కేంద్ర ప్రభుత్వం తన జేబు సంస్థగా మార్చేసిందని ఆయన విమర్శించారు. తక్షణమే ఎస్ ఐ ఆర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జక్కం శెట్టి సత్యనారాయణ, ఇంజేటి శ్రీనివాస్, ఎం ఆంజనేయులు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణంరాజు, త్రిమూర్తులు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం శ్రీ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి 10 లక్షల గాజులతో అలంకరణ.

### అమ్మవారికి 108 బంగారం సమర్పించిన భక్తుడు





భీమవరం ఆగస్టు 8,( శ్రీ చక్ర )స్వరూపిణి, భక్తుల కోర్కెలు తీర్చే ఇలవేలుపు గా పూజలు అందుకునే భీమవరం మావుళ్ళమ్మఅమ్మవారి కి శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా వేలాది మంది రాకతో ఆలయం కిటకిటలాడింది. శఅమ్మవారికి తలపెట్టిన లక్ష గాజులతో అలంకరణకు భక్తులు నుంచి విశేష స్పందన రావడంతో శుక్రవారం నాటికి సమర్పించిన సుమారు 10లక్షల పై చిలుకు గాజులసమీకరణ జరిగాయి. మహాలక్ష్మి అమ్మవారిగా మావుళ్ళమ్మ ను గాజులతో అద్భుతంగా అలంకరించారు. మహాలక్ష్మి అమ్మవారు ని భక్తుల దర్శనం కొరకు దేవాలయం మండపం లోదర్శనం కొరకు అవకాశం కల్పించామని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ తెలిపారు.వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని భీమవరం ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. తొలిత ఆలయం ఎదుట ఉన్న గణపతిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ఈవో బుద్ధ కమహాలక్ష్మి నగేష్, ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 11 లక్షల విలువ చేసే 108 బంగారు పుష్పములను బహుకరించిన వైద్య భక్తుడు భీమవరం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్య బృందం , వారి కుటుంబానికి చెందిన భక్తులు అమ్మవారికి సుమారు 11 లక్షల విలువ చేసే 108 బంగారు పుష్పములును అందజేశారు. ఈ బంగారు పుష్పాలను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదగా అమ్మవారికి సమర్పించారు . ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు ఆశీర్వచనం నిర్వహించినారు.ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేష వస్త్రాన్ని ప్రసాదాలు అందచేసినారు. అనంతరం స్వర్ణ పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.. విశేషం గా చేపట్టిన అలంకరణ విషయలో..తన్మయత్వం చెందామని పలువురు భక్తులు వ్యాఖ్యనించారు..మూడు రోజులగా గాజులతో ఆలయాలంకరణ. అమ్మవారిని గాజులతో మహాలక్ష్మి గా అలంకరించడానికి, ఆలయంలోపల అలంకరించడానికి దేవస్థానం సిబ్బంది, భీమవరం , తదితర ప్రాంతాలకి చెందిన వందలాది మంది సేవకులు గత మూడు రోజులుగా విశేషం గా సహకారం అందించారు. భక్తులు ఎంతగానో తన్మయం చెందారని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బుద్ద మహాలక్ష్మి నగేష్ ధన్యవాదములు తెలిపారు.

## ఎస్ ఐ ఆర్ ను రద్దు చేయాలి



భీమవరం ఆగస్టు 8, శ్రీ చక్ర : ప్రత్యేక సమగ్ర సర్వే (బ తి తీ) పేరుతో కేంద్ర ప్రభుత్వ సపోర్టుతో కేంద్ర ఎన్నికల సంఘం చేస్తున్న ఓటర్ల జాబితా సవరణను రద్దు చేయాలని సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం ప్రకాశం చౌక్ లో నిరసన కార్యక్రమం చేశారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు ఇవ్వాలని, ఎన్నికల సంఘం చేస్తున్న సవరణను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం అడ్డకోలు నిర్ణయాలను వ్యతిరేకించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాలలో తన పెత్తనాన్ని కొనసాగించడం కోసం ప్రతిపక్షాల ఓటు బ్యాంకు ను తొలగించడం కోసం ఈ సవరణను ఆయుధంగా పెట్టుకుందని దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని అన్నారు. గతంలో ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటు గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డులను కూడా ఈ సవరణలో పరిగణనలోకి తీసుకోకుండా ఎక్కడ పుట్టావు ఎప్పుడు పుట్టావు ఆధారాలు ఏమిటి అనే పద్ధతుల్లో సర్వే నిర్వహించడం ఉన్న వాటర్ లను తొలగించడానికేనని స్పష్టం అవుతుందని అన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకుని బీహార్ లో జరుగుతున్న సర్వే ను ఆపాలని తీర్పు చెప్పింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేను దేశమంతా అమలు చేయాలని చూస్తుందని అన్నారు. ఒక ప్రక్క ఎన్నికల ప్రక్రియలో ఉన్న లోపాలపై చర్చ జరుగుతుండగా మరోపక్క సర్వే పేరుతో ఓటర్లను గందరగోళపరచడం, తొలగించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఒక స్వతంత్ర సంస్థగా కాకుండా కేంద్ర ప్రభుత్వం తన జేబు సంస్థగా మార్చేసిందని ఆయన విమర్శించారు. తక్షణమే ఎస్ ఐ ఆర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జక్కం శెట్టి సత్యనారాయణ, ఇంజేటి శ్రీనివాస్, ఎం ఆంజనేయులు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణంరాజు, త్రిమూర్తులు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే పుట్టిన బిడ్డకు శ్రేయస్కారము.

### - ఘనంగా తల్లిపాల వారోత్సవాలు...



ఆగస్టు 08 ఎమ్మిగనూరు..తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక సంజీవి నగర్ లోని కేజీ సిఎస్ పాఠశాల నందు ఎమ్మిగనూరు ప్రాజెక్టు స్థాయిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు ఇవ్వడమే శ్రేయస్కరమని ఎమ్మిగనూరులో గర్భిణీలు బాలింతలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించారు. పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలను పట్టించాలని తల్లిపాలు ఆరు నెలల వరకు అందించాలని తల్లిపాలలో పౌష్టికాహారంతో పాటు యాది నిరోధక శక్తి బిడ్డతోపాటు తల్లికి ఎంత ఉపయోగపడుతుంది అన్నారు. మూఢనమ్మకాలను వదిలేసి పుట్టిన బిడ్డకు తల్లిపాలు వెంటనే పట్టడం వలన వ్యాది నిరోధక శక్తి పెరుగుతుందని వారు వివరించారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పట్టణంలో ఉన్న 75 సెంటర్ల ఆయాలు, టీచర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సఫరునీస, సూపర్వైజర్లు భాగ్యలక్ష్మి, నాగలక్ష్మి, నీలమ్మ, మాధవి, ప్రీతి, సుచిత్ర ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మి వ్రతం ను పురస్కరించుకొని శ్రావణమాసం 3వ శుక్రవారం జమ్ములమ్మకు ప్రత్యేక అలంకరణ..



గస్టు 08 ఎమ్మిగనూరు. స్థానిక సొగనూరు రోడ్డులో వెలసిన జమ్ములమ్మ దేవి ఆలయంలో శ్రావణమాసం 3వ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ను పురస్క రించుకొని శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ దేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావిస్తూ విశేష పూజలను నిర్వహిం చారు. అనంతరం సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన, మహిళలచే నిర్వహించారు. భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులైనారు. పై అలంకరణ అంతయు ఆలయ ధర్మకర్త తట్టే బుడ్డప్ప కుటుంబీకులు నిర్వహించారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శనివారం ఆగష్టు 09 2025

## ఆ ఐదుగురిపైనే భారమంతా

విజయవాడ, ఆగస్టు 8, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పోరాటాలకు సిద్ధమవుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న క్రమంలో.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధపడుతున్నారు. ప్రజల మధ్యకు వెళ్లేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పార్టీలో మిగతా నాయకులను క్రియాశీలకం చేస్తున్నారు. అందులో భాగంగా యువతకు ప్రాధాన్యం ఇస్తూ కార్యవర్గాలను నియమిస్తున్నారు. కూటమి దూకుడుగా ఉన్న నేపథ్యంలో యువ నేతలకు అవకాశం ఇవ్వడం ద్వారా.. ధీటుగా ఎదుర్కొంటారని ఆలోచన చేస్తున్నారు. అందుకే యువజన విభాగాన్ని మరింత పటిష్టం చేశారు జగన్. యువజన విభాగానికి కొత్తగా ఐదుగురు యువనేతలను వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కొత్తగా వర్కింగ్ ప్రెసిడెంట్లు..

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్లు గా అన్నం రెడ్డి అదీప్ రాజు, కారుమూరి సునీల్ కుమార్, పేర్ని కిట్టు, భూమన అభినయ్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నియామకం అయ్యారు. వారికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలకు బాధ్యులుగా నిర్మించారు. ఆ జిల్లాల్లో పార్టీ బాధ్యతలను అధ్యక్షుడితో కలిసి పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జక్కంపూడి రాజా కొనసాగుతున్నారు. ఈయన మాజీ ఎమ్మెల్యే కూడా.

అన్నం రెడ్డి అదీప్ రాజుకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి బాధ్యతలు అప్పగించారు.

కారుమూరి సునీల్ కుమార్ కు కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల బాధ్యతలు అప్పగించారు.

పేర్ని కిట్టుకు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల బాధ్యతలు ఇచ్చారు.

భూమన అభినయ రెడ్డికి ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల బాధ్యతలు ఇచ్చారు.

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వైయస్సార్ కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల బాధ్యతలను కేటాయించారు

## డ్రోన్స్ సాయంతో ట్రాఫిక్ కంట్రోల్

విజయవాడ, ఆగస్టు8, విజయవాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ టెక్నాలజీని వినియోగించడంలో మరో దశలోకి ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా నగర ట్రాఫిక్ విభాగానికి ఆధునిక పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన 14 డ్రోన్లు, 350 బ్యాటన్ లైట్లు, 720 పోలీస్ క్యాప్స్ అధికారికంగా అందజేశారు. తర్వాత 40 కొత్త ట్రాఫిక్ పాట్రోల్ వాహనాలకు పచ్చజెండా ఊపి సేవలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ గుప్తా మాట్లాడుతూ, విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, హెల్మెట్ డ్రైవ్స్, శాంతి భద్రతల పరిరక్షణలో అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండ, వర్షం, కాలుష్యానికి లోనై సమర్పణతో పనిచేస్తున్న తత్వాన్ని గుర్తించి, వారి సేవలను ప్రశంసించాల్సిందే అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత.. విజయవాడ పోలీసులు ఆధునిక సాంకేతికతను సమర్ధవంతంగా వినియోగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, నేర నిరోధంలో, ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. ఆయన డ్రోన్ల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. విజయవాడ నగరం ఇప్పటికే "అస్త్రావ్" అనే ఎఆర్ ఆధారిత వ్యవస్థను విజయవంతంగా ప్రయోగించిందని, విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దాన్ని వినియోగించారని వివరించారు. ఈ విజయవంతమైన మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. విజయవాడ తరహా ఇతర నగరాల్లోనూ త్వరలో.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో కనీసం ఒక డ్రోన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వీటిని నిఘా, రక్షణకోసం వినియోగిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తెలిపారు. సీసీటీవీలు, డ్రోన్లు, ఇతర ఆధునిక పరికరాలను విరాళంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలు, నేరగాళ్లను వేగంగా గుర్తించగలుగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖకు సంబంధించిన దృక్పథం మారిందని, ప్రజల భద్రతకు టెక్నాలజీ సహకారంతో మరింత సమర్ధవంతంగా స్పందించగలుగుతున్నామని అధికారులు పేర్కొన్నారు. విజయవాడ తరహా మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ త్వరలో అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.

## పులివెందులలో వైఎస్ వివేకానంద రెడ్డి జయంతి వేడుకలు


కడప ,పులివెందులలో మాజీమంత్రి వైయస్ వివేకానంద రెడ్డి75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమాధుల తోపు వద్ద వైఎస్ వివేకానంద రెడ్డి సమాధికి కూతురు సునీత రెడ్డి, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, భార్య సౌభాగ్యం కుటుంబ సభ్యులు, బావమరిది శివ ప్రకాష్ రెడ్డి నివాళు లర్పించారు. తరువాత అనంతరం వైఎస్ వివేకానంద రెడ్డి పార్కు వద్ద ఏర్పాటుచేసిన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. సునీత మాట్లాడుతూ సమాధి దగ్గర ఉండగా ఏవి ఏవో కలలు వస్తున్నాయని, పులివెందుల ఉన్నవాళ్లకు తెలుస్తుందని, మేము అక్కడే నివాసం ఉండేవాళ్ళమన్నారు. అవినాష్ మాకంటే 10సంవత్సరాలు చిన్నవాడని,మేము వాళ్ళతో ఆడు కునే వాళ్ళమన్నారు. పిల్లలు ఉన్న లేకున్నా మేము కలిసి అడుకునేవాళ్ళమన్నారు. నాన్న చనిపోయిన తరవాత అవినాష్ తీసుకొని వచ్చినప్పుడు లెటర్స్ చూసి షాక్ అయ్యానని, అవినాష్ తెచ్చిన లెటర్ లో బి టెక్ రవి,ఆదినారాయణ రెడ్డి పేర్లు ఉన్నాయన్నారు. నాన్న కేసు విషయంలో ఉన్న సిట్ అధికారులను మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత అందరిని మార్చడం జరిగినది నిజం కాదా. నేను కోర్టుకెళ్లగా కోర్ట్ లో న్యాయ అధికారైన జడ్జి ఆలోచించి సిబిఐ కి అప్ప చెప్పింది మీ వల్లే. విచారణకు వచ్చిన సిబిఐ అధికారులను గెస్ట్ హౌస్ లో లేకుండా వెళ్లగొట్టింది మీరు కాదా. సిబిఐ అధికారుల ఆర్ అండ్ పి గెస్ట్ హౌస్ లో వారి వారి వస్తువులను గెస్ట్ హౌస్ నుండి బయట ఇచ్చింది మీరు కాదా. మళ్ళీ కర్నూల్ లో హాస్పిటల్ లో పోలీస్ అడ్డు పెట్టుకొని సిబిఐ వాళ్ళు అరెస్ట్ చేయానియకుండా అడ్డుకున్నారని అన్నారు. అధికార దర్పంతో పోలీసులను అడ్డుపెట్టుకొని కేసును నీరుగారించిన వ్యక్తుల మీరు నేడు పోలీసులను అనడం దారుణం. పోలీస్ అధికారులు వారి విధిని వారి పైఅధికారులు తెలియజేసిన విధంగా నిర్వర్తిస్తున్నారు. వైస్సార్సీపీ వాళ్లకు గాయాలు అయ్యాయి అని ర్యాలీ చేసారు పోలీస్ పైన మరి నాన్న చనిపోయినప్పుడు ఎందుకు ర్యాలీ చేయలేదు.

# ఫ్యాన్ గూటికి వర్మ నిజమెంత

కాకినాడ, ఆగస్టు 8, కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆ తరువాత అక్కడ టీడీపీ తరపున నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న వర్మ. తన సీటు పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేయడమే కాదు.. దగ్గరుండి పవన్ కల్యాణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు వర్మ చేసిన కృషిని ఎవ్వరూ కదనలేరు. ఎందుకంటే పిఠాపురం నియోజకవర్గం వర్మతో అంతలా అనుబంధం కలిగి ఉంటుంది. పిఠాపురానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన వర్మ ఒకసారి స్వతంత్ర్య అభ్యర్థిగా మరోసారి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. అలాంటి వర్మపై పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు కాకినాడ జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియాలో ఓ ప్రచారం జరుగుతోంది. ఆయన వైసీపీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. కూటమిలో ప్రాధాన్యత ఇవ్వడం లేదనే అసంతృప్తితో వర్మ ఉన్నారని అందుకే పక్కచూపులు చూస్తున్నారని ఆ ప్రచారం సారాంశం. వర్మ టీడీపీకి వీరాభిమాని. చంద్రబాబు, లోకేష్ అంటే ఎంతో ఇష్టం. అలాంటి వర్మ పార్టీ మారడం అనేది ఫేక్ ప్రచారంగా చాలా మంది కొట్టిపారేస్తున్నారు. అయితే పవన్ కల్యాణ్‌ను గెలిపించడంలో వర్మ పాత్ర లేదని ఎవరూ కాదనలేని నిజం. ఆ తర్వాత కూటమి ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విమర్శ ఉంది. ఆయనకు ఇస్తామన్న ఎమ్మెల్సీ పదవి ఇంతవరకు చర్చకు రాలేదు. జనసేన నాయకులు ఆయనపై విమర్శలు చేయడం వంటి పరిణామాలు జరుగుతున్న ప్రచారం నిజమని నమ్మేవాళ్లు లేకపోలేదు. మాజీ ఎమ్మెల్యే, పిఠాపురం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ వైసీపీలో చేరుతున్నారన్న ఆరోపణలు గందరగోళానికి తెరలేపాయి. నిజంగానే వర్మ టీడీపీను వదిలి వైసీపీలో చేరుతున్నారా.. అనే చర్చ కూడా పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు మొత్తం కాకినాడ జిల్లాలో సాగుతోంది. మొన్నటి ఎన్నికల్లో వర్మను కూటమి ప్రభుత్వం ఉపయోగించుకుని కరివేపాకులా తీసేస్తుందని, ఇస్తానన్న ఎమ్మెల్సీ పదవిని కూడా ఇవ్వలేదని, జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు వ్యాఖ్యలు ఇలా వర్మను పూర్తిగా అసంతృప్తిలోకి నెట్టాయని అంటున్నారు. ఈ కారణంతోనే ఆయన టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరుతున్నారని సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోంది. వర్మపై కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పిఠాపురం టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కావాలని ఆయన్ని రాజకీయంగా దెబ్బ తీసేందుకు ఇలాంటి ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. విమర్శలతో ఆగకుండా పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో భారీగా తరలివచ్చిన వర్మ అభిమానులు, అనుచరులు సోషల్ మీడియా, యూట్యూబ్‌లో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వర్మ టిడిపికి రాజీనామా చేస్తున్నారని, వైసీపీలోకి చేరుతున్నారని వంటి కల్పిత వార్తలను ప్రచారం చేసి, ఆయన రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసేలా తప్పుడు వార్తలను ఇటీవల ప్రచారం చేశారు. పిఠాపురం టిడిపి నాయకులు ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాలో ఆధారం లేని వార్తలను ప్రచారం చేసి, వర్మ వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# షర్మిళకు చెక్

### ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్స్



విజయవాడ, ఆగస్టు 8, ఏపీ పై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టిందా? రాష్ట్రంలో పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోందా? షర్మిలను ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ తీయాలని భావిస్తున్నారా? వైసీపీని బలహీనపరిచి ఆ స్థానంలోకి రావాలని కాంగ్రెస్ చూస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇకనుంచి సీనియర్ల సేవలను వినియోగించుకుని పార్టీని బలోపేతం చేయాలని వైసిపి హై కమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పార్టీకి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు రావడంతో పాటు ఓ పాతికమంది సీనియర్లతో జంబో కమిటీని ఏర్పాటు చేశారు. షర్మిల సేవలను విస్తృతంగా వాడుకోవడం ద్వారా.. ఆమెను ఈ నాలుగేళ్ల పాటు ప్రజల్లో ఉంచడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉంది. తద్వారా ఏపీలో కాంగ్రెస్ బలం పెంచాలని భావిస్తోంది. ఎన్నికలకు ముందు పిసిసి చీఫ్ గా బాధ్యతలు స్వీకరించారు షర్మిల. ఆమె సీనియర్లను కలుపుకొని వెళ్లడం లేదన్న విమర్శ ఉంది. అదే సమయంలో సీనియర్లు సైతం ఆమెకు సహకారం అందించడం లేదన్న ఆరోపణ కూడా ఉంది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏపీ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చింది. పిసిసి చీఫ్ గా షర్మిలను కొనసాగిస్తూనే.. వర్కింగ్ ప్రెసిడెంట్గా కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీలను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఓ 25 మందితో కూడిన పొలిటికల్ అడ్వైజరీ కమిటీని కూడా నియమించింది కాంగ్రెస్. వారిని కలుపుకొని ముందుకెళ్లాలని పిసిసి చీఫ్ నకు ఆదేశించింది హై కమాండ్.కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీలో ఓ 25 మందికి చోటు దక్కింది. ఈ కమిటీకి చైర్మన్గా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణికం ఠాగూర్ ఉంటారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల, పిసిసి మాజీ చీఫ్ రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, చింతా మోహన్, జెడి శీలం, కిల్లి కృపారాణి వంటి వారికి చోటు కల్పించారు. వీరితో పాటు కేవీపీ రామచంద్రరావు, జిబి హర్ష కుమార్, తులసి రెడ్డి వంటి సీనియర్లు కూడా ఈ కమిటీలో ఉంటారు. షర్మిలను ముందు పెట్టి పార్టీని నడిపించే బాధ్యత వీరికి అప్పగించనున్నారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీలో విధానపరమైన నిర్ణయాలు ఈ కమిటీ తీసుకోనుంది. షర్మిల నాయకత్వ బాధ్యతలు మారుస్తారని అంతా ప్రచారం నడిచింది. అయితే అందులో ఎంత మాత్రం నిజం లేదని తేలిపోయింది. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. అయితే ఆ పార్టీ నుంచి చాలామంది నేతలు బయటకు వెళ్లిపోయారు. అవకాశం లేని చాలామంది నేతలు అదే పార్టీలో కొనసాగుతున్నారు. వారంతా సైలెంట్ గా ఉన్నారు. అందుకే షర్మిల కు సహకారం అందించి పార్టీని బలోపేతం చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.. ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు చూస్తారన్నది ఒక అంచనా. అందుకే ఉత్తరాంధ్రకు చెందిన ఓ మాజీ మంత్రి, రాయలసీమ ప్రాంతానికి చెందిన ఓ బలమైన వ్యక్తిని పార్టీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీలో ఉన్న బలమైన నేతలు కొంతమందిని కాంగ్రెస్ లోకి రప్పించగలిగితే మాత్రం.. ఆ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం. కానీ ఆ ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

## అన్నీ ఆయనే... అంతా ఆయనే...

విజయవాడ, ఆగస్టు 8, లోకేశ్.. చంద్రబాబు వారసుడిగా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన తనను తానూ లీడర్‌గా ప్రూవ్ చేసుకునే విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కావడం లేదు. ఏపీకి నిధులు రాబట్టే విషయంలోనైనా..అపోజిషన్‌కు కౌంటర్ ఇవ్వడంలోనైనా..చివరికి ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న వాటర్ ఇష్యూస్‌పై కూడా తన వెర్షన్ ఏంటో వినిపించి..ఆయన సెంట్రిక్‌గా చర్చ జరిగేలా చేశారు లోకేశ్.మామూలుగా అయితే పారిశ్రామిక వేత్తలతో భేటీ అయినా..సింగపూర్ పర్యటనకు వెళ్లి పెట్టుబడులు తెచ్చినా సీఎం చంద్రబాబు మీడియా ముందుకు వచ్చి..ఎన్ని పెట్టుబడులు తెచ్చామో..ఎక్కడెక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నారో క్లియర్ కట్‌గా చెప్పేశారు. కానీ ఈసారి చంద్రబాబుకు బదులు లోకేశ్ ప్రెస్‌మీట్ పెట్టి..ఏపీ టు తెలంగాణ..టీడీపీ టు వైసీపీ వయా జనసేన..ఇలా అన్ని అంశాలపై కన్ఫ్యూజన్ లేకుండా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.సింగపూర్ పర్యటనతో ఏపీకి రూ.45 వేల కోట్ల పెట్టుబడులు రానున్నట్లు చెప్పిన లోకేశ్..జగన్ హయాంలో మధ్య బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. విశాఖను ఐటీ హబ్‌గా డెవలప్ చేయాలనేది తమ ప్లాన్ అని చెప్పుకొచ్చిన ఆయన..ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్, జగన్ అరెస్ట్ ఇలా అన్ని అంశాలను టచ్ చేస్తూ..లోకేశ్ మాట్లాడిన తీరు ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది. ఏ విషయంలోనూ హైరాన పడకుండా చాలా జాగ్రత్తగా మీడియాను అడ్రస్ చేశారు యువనేత.పైగా ప్రభుత్వం తరపున అఫీషియల్ వాయిస్‌గా ఇన్ అండ్ అన్ని టాపిక్స్‌పై ఆన్సర్ చేశారు. సెన్సిటీవ్ ఇష్యూగా ఉన్న బనకచర్లపై ఏపీ సర్కార్ స్టాండ్‌ను చెప్పేశారు లోకేశ్. రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్లపై రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలను ఉపయోగించుకుంటే తప్పేంటి? అంటూ ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు తీసుకునే తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందా అంటూ కీలక వ్యాఖ్యలు చేసి..బీఆర్ఎస్ లీడర్లు ప్రెస్‌మీట్ పెట్టేలా చేశారు. జగన్ అరెస్ట్ ఉంటుందా అంటూ మీడియా ప్రశ్నిస్తే కూడా అరెస్ట్ ఉంటుందని కానీ..అరెస్ట్ చేయమని కాని చెప్పకుండా చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని చెప్పుకొచ్చారు.టీడీపీలోకి అయినా..ఆ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ఫ్యూచర్ లీడర్ లోకేశే. ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. అందుకే ఇప్పటికే సొంత పార్టీ నేతలు ఆయన డిప్యూటీ సీఎం అని, సీఎం అని ఎలివేషన్ ఇస్తున్నారు. బీజేపీ పెద్దలు కూడా ప్రయారిటీ ఇస్తున్నారు. అయినా లోకేశ్ అవసరం లేని హడావుడి చేయట్లేదు. అలా అని మంత్రులు, వారి అనుచరుల తీరుతో ప్రభుత్వానికి బ్యాడ్ నేమ్ వచ్చేలా బిహేవ్ చేస్తే లైట్ తీసుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో..అటు పార్టీ పరంగా తన అవసరం ఉన్న దగ్గర అన్నీ తానై మాట్లాడుతున్నారు. నిధుల కోసం కేంద్ర పెద్దలను కలిసి విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు.మంగళగిరి ఎమ్మెల్యే. ప్రభుత్వంలో కీలక శాఖకు మంత్రి. అక్కడి వరకే పరిమితం కావడం లేదు మినిస్టర్ నారా లోకేశ్. అలా అని మిగతా మంత్రుల శాఖల్లో వేలు పెట్టడం లేదు. డామినేషన్ చూపించట్లేదు. హడావుడి, హంగామా అసలే లేదు. ఆ మధ్య ఢిల్లీ వెళ్లి వరుస పెట్టి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిధులు, పెట్టుబడుల కోసం ఏపీ ప్రభుత్వం తరపున ప్రయత్నాలు చేస్తున్నారు లోకేశ్. బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కూడా చంద్రబాబు వారసుడిగా, ఏపీ మంత్రిగా లోకేశ్ మంచి ప్రయారిటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది.ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనూ లోకేశ్‌తో సెపరేటుగా మాట్లాడారు. ఢిల్లీకి వచ్చి తనను కలవాలంటూ అపాయింట్‌మెంట్ కూడా ఇచ్చారు. తాజా ప్రెస్‌మీట్‌తో మరోసారి లోకేశ్ తన మార్క్ చూపించారు. ఏపీ ప్రభుత్వం తరపున కీలక అంశాలపై చంద్రబాబు తప్ప ఎవరు మాట్లాడినా..ప్రభుత్వం స్టాండ్ ఏంటో అంత క్లారిటీ ఉండకపోవచ్చు. బట్ లోకేశ్ కామెంట్స్‌తో కాళేశ్వరం టు బనకచర్లతో..వైసీపీకి సంబంధించిన అంశాలపై కూడా క్లారిటీ ఇచ్చేశారు. దీంతో చంద్రబాబు తర్వాత లోకేశ్..ఇక పార్టీలో ప్రభుత్వంలో అంతా చిన్నబాబే అంటూ మరోసారి ప్రచారం

## శ్రీకాళహస్తి లో సామూహిక వరలక్ష్మీ వ్రతం

చిత్తూరు, శ్రావణమాసంలో పౌర్ణమి ముందుగా వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి అమ్మవారిని పూజించడం ఆనవాయితీ. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ వరలక్ష్మి వ్రతాన్ని దేవస్థానం ప్రాంగణంలోని బ్రహ్మగుడి వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి శ్రీ వరలక్ష్మి అమ్మవారిని ప్రతిష్టించారు . వరలక్ష్మి కథ ఆచరించి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అనంతరం నోములు నోచుకున్న మహిళలు మహిళలకు పసుపు కుంకుమ గాజులు ఇచ్చి వారి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు అనంతరం అమ్మవారికి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయం కార్యనిర్వహణాధికారి పి బాపిరెడ్డి దంపతులు, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి దంపతులు, మరియు దేవస్థానం వేద పండితులు,అర్చకులు, ఆలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో వరలక్ష్మి నోములు నోచుకున్న మహిళా భక్తులు పాల్గొన్నారు.

# వైజాగ్ లో పేకాట క్వీన్స్

విశాఖపట్టణం, ఆగస్టు 8, కాలం మారిపోయింది. ఎన్నో రకాల రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ముఖ్యంగా మానవ తప్పిదాలు పెరుగుతున్నాయి. జూదమాటలతో పాటు వ్యసనాల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. అయితే ఇప్పుడు మహిళలు కూడా వ్యసనాల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్నంలోజూదం ఆడుతూ ఆరుగురు మహిళలు పోలీసులకు పట్టుబడటం విశేషం. ఇప్పటివరకు పురుషులే జూద మాటలు ఆడడం చూస్తుంటాం. కానీ ఇప్పుడు మహిళలు సైతం అనుసరించడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఓ భర్త, ఇంట్లో భార్య రోజూ బయటకు వెళ్లి రావడాన్ని గమనిస్తూ, పేకాట ఆడుతోందని అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మొదట్లో స్థానిక పోలీసు స్టేషన్లో అతని ఫిర్యాదును పట్టించుకోకపోయినా, పైఅధికారి స్థాయిలో చెప్పడంతో వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. చివరకు పోలీసుల దాడిలో అసలు గుట్టు వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన వారు ఎవరూ ఊహించని విధంగా మహిళలు కావటం, అంతా ఒకే ప్రాంతంలో కూర్చుని పేకాట ఆడుతుండటం స్థానికులను ఆశ్చర్యకితులను చేసింది. గుట్టు చప్పుడు కాకుండా? గుట్టు రట్టు విశాఖలోని ఒక నివాస భవనం పేకాట 'అడ్డా'గా మారింది. నిత్యం పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు లలిత నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో రొటీన్‌గా జూదంలో మునిగిపోయారు. అయితే మామూలుగా ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ వస్తుండగా, భర్త తన భార్యపై పెట్టిన అనుమానం పోలీసులకు ఫిర్యాదుగా మారింది. టాస్క్ ఫోర్స్ రంగంలోకి.. ఆరుగురు మహిళలు అదుపులోకి భర్త ఫిర్యాదు తర్వాత నగరంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు సీక్రెట్‌గా సమాచారం సేకరించి, లలిత నగర్‌లో ఆ ఇంటిపై దాడి చేశారు. సరిగ్గా అందరూ ఆటలో ఉండగా.. పోలీసులు అక్కడికి చేరుకొని ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.22,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు, దర్యాప్తు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు ఆ మహిళల వివరాలు సేకరించి, స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అంతే కాకుండా, ఈ గృహం ఎవరిది? ఇలాంటివే ఇంకెన్ని ఉన్నాయన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన మహిళలు సంతానంతో ఉన్న గృహిణులు కావటం, ఆర్థిక అవసరాలు లేదా మోజు కారణంగా ఇలా జరిగిందా అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇంటి తలుపులు మూసుకుని.. పేకాటలో మునిగిన రాణులు ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత ప్రజలలో ఆందోళన నెలకొంది. ఇక్కడ ఇలాంటి పనులు జరుగుతున్నాయనేది ఊహించలేదు.. గృహిణులు ఇలాంటివి చేస్తే పిల్లలకు ఏం బుద్ధి వస్తుంది? అంటూ కొంతమంది స్థానికులు మాట్లాడారు. ఇక పట్టుబడిన మహిళల కుటుంబ సభ్యులు మాత్రం మౌనమే వహిస్తున్నారు.




# ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు శుభ్‌మన్ గిల్ నామినేట్.. ఆ ముగ్గురితో పోటీ..!

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు భారత యువ టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నామినేట్ అయ్యాడు. ఈ అవార్డు కోసం ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, దక్షిణాఫ్రికా స్టార్ ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్‌తో పోటీలో ఉన్నాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో ముగిసిన టెస్ట్ సిరీస్‌లో ముందుండి జట్టును నడిపించాడు. ఈ క్రమంలో బ్యాటింగ్‌లో పలు రికార్డులను నమోదు చేశాడు. గిల్ సారథ్యంలోని యువ భారత జట్టు సిరీస్‌ను 2-2తో డ్రా చేసింది. సిరీస్‌లో గిల్ 74.50 సగటుతో నాలుగు సెంచరీ సహాయంతో 754 పరుగులు చేశాడు. ఇందులో ఓ డబుల్ సెంచరీ సైతం ఉన్నది.ఈ



క్రమంలో యువ కెప్టెన్ ఒకే సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ (732 పరుగులు) రికార్డును బద్దలు కొట్టాడు. సర్ డొనాల్డ్ బ్రాడ్ మ్యాన్ (810) పరుగులతో నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడు ఆల్ టైమ్ కెప్లెన్ల జాబితాలో గిల్ రెండోస్థానంలో ఉన్నాడు. ఈ సందర్భంగా ఐసీసీ గిల్‌ను ప్రశంసించింది. జులై మాసంలో బాగా రాణించాడని.. మూడు టెస్టు మ్యాచుల్లో 94.50సగటుతో 567 పరుగులు చేశాడని పేర్కొంది. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ సాధించిన రికార్డు విజయంలో గిల్ కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేసిన గిల్.. రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో మొత్తంగా 430 పరుగులు చేశాడు. ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా గ్రహం గూచ్ (456) నిలువగా.. ఆ తర్వాతి స్థానంలో శుభ్‌మన్ గిల్ రెండోస్థానంలో ఉన్నాడు.ఇక దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా తన తొలి మ్యాచ్‌లో ముల్డర్ బింజాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో అజేయంగా 367 పరుగులు చేశాడు. 2004లో ఇంగ్లండ్‌పై గ్రేట్ బ్రియాన్ లారా చేసిన అత్యధిక వ్యక్తిగత స్కోర్ 400 నాటౌట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ రికార్డును బద్దలు కొట్టగలిగే సమయంలో జట్టు ఇన్నింగ్స్‌ను ముల్డర్ డిక్లేర్ చేశాడు. రెండు మ్యాచుల్లో 265.50 సగటుతో 531 పరుగులు చేశాడు. ముల్డర్ బౌలింగ్‌లోనూ తన వంతు పాత్ర పోషించాడు మొదటి టెస్ట్‌లో నాలుగు వికెట్లు సహా 15.28 సగటుతో ఏడు వికెట్లు పడగొట్టాడని ఐసీసీ పేర్కొంది. స్టోక్స్ ఆల్ రౌండ్ ప్రదర్శనను సైతం ఐసీసీ ప్రశంసించింది. భారత్‌తో జరిగిన మ్యాచుల్లో 50.20 సగటుతో 251 పరుగులు చేశాడు. 26.33 సగటుతో 12 వికెట్లు పడగొట్టాడు. ఒత్తిడి పరిస్థితుల్లో బ్యాట్, బంతి రెండింటితోనూ రాణించాడని ఐసీసీ ప్రశంసలతో ముంచెత్తింది.

# కోహ్లీ అవుతావా అని ఎగతాళి చేశారు: హర్షిత్ రాణా

క్రికెటర్ అవుతానంటే.. సచిన్, కోహ్లీ అవుతావా? అని తన బంధువులు, స్నేహితులు, చుట్టు పక్కలవాళ్లు ఎగతాళి చేశారని టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణా తెలిపాడు. వీడి గురించి ఎక్కువ ఊహించుకుంటున్నావని, టైమ్ వృథా చేసుకుంటున్నావని తన తండ్రిని నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారని హర్షిత్ రాణా గుర్తు చేసుకున్నాడు.తాను టీమిండియాకు ఆడిన తర్వాత అందరూ మాట మార్చారని చెప్పాడు. కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని తన తండ్రిని కొనియాడారని, అది తనకు వింతంగా అనిపించిందని తెలిపాడు. తనకు కూడా ఫోన్లు చేశారని, కానీ తాను ఎత్తలేదని పేర్కొన్నాడు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న హర్షిత్ రాణా.. చిన్నప్పుడు తన చుట్టూ ఉన్నవారు డిస్కరేజ్ చేస్తూ అన్న మాటలను గుర్తు చేసుకున్నాడు.'మనకు ఒక్కసారిగా పేరు, ప్రఖ్యాతలు, గుర్తింపు రాగానే..



అప్పటి వరకు దూరంగా ఉన్న వ్యక్తులంతా దగ్గరవుతారు. చిన్నప్పుడు నేను క్రికెటర్ అవుతానంటే నవ్విన నా సోదర సోదరీమణులు, మా బంధువులు.. అనవసరంగా వాడి కోసం కష్టపడుతున్నావంటూ మా నాన్నను నిరుత్సాహపరిచే ప్రయత్నం చేసిన వాళ్లు ఎంతో మంది ఉన్నారు. వీడి వల్ల ఏం కాదు. క్రికెట్ ఆడిన ప్రతోడు సచిన్, కోహ్లీ అవుతాడా? అని హేళన చేశారు.వాళ్లే ఇప్పుడు మా నాన్నకు ఫోన్ చేసి నీ కష్టానికి ఫలితం దక్కిందంటూ పొగడటం వింతగా అనిపిస్తుంది. వాళ్లు నాకు కూడా ఫోన్లు చేస్తారు. కానీ నేను అస్సలు ఎత్తను. ఇదే నా అటిట్యూడ్ కాదు. గతంలో వాళ్లు నన్ను చాలా హేళన చేశారు. అలాంటి వాళ్లతో మాట్లాడాల్సిన అవసరం లేదనేది నా అభిప్రాయం.'అని హర్షిత్ రాణా ఆవేదన వ్యక్తం చేశాడు.అండర్ 19 క్రికెట్‌తో భారత జట్టులోకి దూసుకొచ్చిన హర్షిత్ రాణా.. అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఐపీఎల్‌లో కేకేఆర్ తరఫున మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. ఐపీఎల్ 2024లో కేకేఆర్ విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనతో టీమిండియా పిలుపు అందుకున్నాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టాడు. ఆ తర్వాత వన్డే, టీ20 ఫార్మాట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటి వరకు తన కెరీర్‌లో రెండు టెస్ట్‌లు, ఐదు వన్డేలు, ఒక టీ20 ఆడిన హర్షిత్ రాణా మూడు ఫార్మాట్లలో కలిపి 17 వికెట్లు తీసాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఈ టోర్నీలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓ వికెట్ తీసాడు.

# టీమిండియాలోకి ఆర్‌సీబీ ఆటగాడు!

ఇంగ్లండ్ పర్యటనను విజయంతో ముగించిన టీమిండియాకు 35 రోజుల విశ్రాంతి లభించింది. ఆసియా కప్ 2025తో మళ్లీ మైదానంలో అడుగుపెట్టనుంది. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. మొత్తం 8 జట్లు బరిలోకి దిగనుండగా.. అబుదాబి, దుబాయ్ వేదికగా 19 మ్యాచ్‌లు జరగనున్నాయి. సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టీమిండియా ఆసియాకప్ క్యాంపైన్‌ను మొదలు పెట్టనుంది. సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది.సెప్టెంబర్ 28న జరిగే ఫైనల్‌తో ఈ టోర్నీకి తెరపడనుంది.ఈ విశ్రాంతి సమయాన్ని టీమిండియా ఆటగాళ్లంతా కుటుంబ సభ్యులతో గడుపుతుండగా.. సెలెక్టర్లు మాత్రం ఆసియాకప్ 2025 కోసం ఎంపిక చేసే జట్టుపై ఫోకస్ పెట్టారు. ఐపీఎల్ 2025 సీజన్‌తో పాటు ఇంగ్లండ్ పర్యటనలో ఆటగాళ్ల ప్రదర్శనను నిశితంగా పరిశీలిస్తున్నారు. గతంలో విశ్రాంతి పేరిట ప్రథమ శ్రేణి ఆటగాళ్లందర్నీ టీ20 ఫార్మాట్‌కు దూరం పెట్టారు. దాంతో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో ఐపీఎల్ స్టార్స్ అవకాశాలు అందుకున్నారు. కానీ




ఇప్పుడు ప్రథమ శ్రేణి ఆటగాళ్లను కూడా ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇప్పటికే టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు ఓపెనర్ యశస్వి జైస్వాల్ పేర్లను సెలెక్షన్ కమిటీ పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అంతేకాకుండా ఐపీఎల్‌లో సత్తా చాటిన శ్రేయస్ అయ్యర్ కూడా రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజయంలో కీలక పాత్ర పోషించిన ఆ జట్టు ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా పేరును కూడా సెలెక్టర్లు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అతని బ్యాటింగ్ సామర్థ్యం, టీ20 శైలికి సరిపోయే బౌలింగ్ అదనపు అడ్వాంటేజ్‌గా మారిందని ఓ జాతీయ ఛానెల్ పేర్కొందిటీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్.. బ్యాటింగ్ డెప్త్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాడని, ఈ క్రమంలోనే కృనాల్‌ను ఎంపిక చేస్తారనే చర్చ జరుగుతోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ తరఫున బరిలోకి దిగిన కృనాల్ పాండ్యా.. 8.24 ఎకానమితో 17 వికెట్లు తీసాడు. బ్యాటింగ్‌లో ఒక హాఫ్ సెంచరీ(73×) సాయంతో 109 పరుగులు చేశాడు. లోయరార్డర్‌లో విలువైన పరుగులు జోడించాడు. ఈ ప్రదర్శన నేపథ్యంలోనే కృనాల్‌ను భారత జట్టులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 ప్రదర్శనను పరిగణలోకి తీసుకొనే జట్టును ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# ఎప్పటికీ ఎల్లో జెర్సీలోనే ఆడుతా : ఎంఎస్ ధోనీ




హైదరాబాద్: చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్ ఎంస్ ధోనీ ఆ జట్టుతోనే భవిష్యత్తులో కొనసాగనున్నాడు. ఇటీవల జరిగిన ఓ ఈవెంట్‌లో అతను ఆ క్లారిటీ ఇచ్చాడు. 2008 నుంచి ఐపీఎల్‌లో చెన్నై టీమ్‌తోనే ధోనీ ఆడుతున్నాడు. అతని సారథ్యంలో ఆ జట్టు అయిదుసార్లు టైటిల్ కూడా నెగ్గింది. అయితే గత కొన్ని సీజన్ల నుంచి సీఎస్కే జట్టు సరిగా పర్ఫార్మ్ చేయడం లేదు. దీంతో ధోనీ కెప్టెన్సీ సామర్థ్యంపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. చివరి సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ .. సీఎస్కే కెప్టెన్‌గా బాధ్యలు చేపట్టాడు. ధోనీ కెరీర్ ముగిసిందా అన్న అనుమానాలకు అతనే తెరదింపాడు.మళ్లీ పసుపు రంగు జెర్సీలోనే ఐపీఎల్ ఆడుతారా అని అడిగిన ప్రశ్నకు ఎంస్ ధోనీ సమాధానం ఇచ్చారు. తన నిర్ణయం తాను తీసుకునేందుకు చాలా సమయం ఉందని, ఎప్పుడూ ఎల్లో జెర్సీలోనే ఆడుతానన్నాడు. క్రికెట్ ఆడినా, ఆడకపోయినా.. తన జర్నీ ఎల్లో జెర్సీలోనే కొనసాగుతుందన్నాడు. నేను, సీఎస్కే ఒకే దగ్గర ఉన్నామన్నారు.చెన్నై జట్టుతో రిలేషన్ పెరిగిందని, ఓ వ్యక్తిగా ఎదగడానికి ఆ అనుభం ఎంతో సహకరించిందని, క్రికెటర్‌గా చాలా ఇంప్రూవ్ అయ్యానని, చెన్నైకి ఇది మంచిదే అని, తనకు కూడా వ్యక్తిగతంగా మంచిదే అని ధోనీ పేర్కొన్నాడు. 2025 సీజన్‌లో పాయింట్ల పట్టికలో చెన్నై జట్టు చివరి స్థానంలో నిలిచింది.

# హైదరాబాదీ బౌలర్ సిరాజ్‌ను ప్రశంసించిన ఇంగ్లండ్ మాజీ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ..!




ఇంగ్లండ్ క్రికెట్ మాజీ ఆల్‌రౌండ్ మొయిన్ అలీ టీమిండియా ఫాస్ బౌలర్ సిరాజ్‌ను ప్రశంసలతో ముంచెత్తాడు. సిరాజ్ ధైర్యం, ప్రతికూల పరిస్థితులకు తలవంచకుండా పోరాడే మనోబలం ఇతర బౌలర్లతో వేరు చేస్తుందని పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు మ్యాచు టెస్ట్ సిరీస్‌లో సిరాజ్ 23 వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌ను 2-2తో డ్రా చేయడంలో కీలకపాత్ర పోషించాడు. జీఎఫ్ఎస్ డెవలప్‌మెంట్ విడుదల చేసిన ప్రకటనలో మోయిన్ అలీ.. 'సిరాజ్ ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో అద్భుత ప్రదర్శను చేశాడు. అతని శక్తి, ఆగ్రహం, స్థిరత్వం అద్భుతంగా ఉన్నాయి. భారత జట్టు మ్యాచ్ విన్నర్‌గా నిలిచాడు.బ్యాట్స్‌మెన్స్‌కు అతన్ని ఎదుర్కోవడం ఎల్లప్పుడూ సవాల్ ఉంటుంది. అతని బంతిని నియంత్రించగలిగే శక్తి చాలా ఆసక్తికరమైన విషయం. అతనో ధైర్యవంతుడూ. ఎప్పుడూ దాన్ని వదిలిపెట్టడు. ఇదే అతన్ని ప్రత్యేకంగా చేస్తుంది. క్రెడిట్ మొత్తం అతనికే దక్కుతుంది' అని చెప్పుకొచ్చాడు. భారత జట్టు, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి స్టార్ బ్యాట్స్‌మెన్ లేకుండానే ఈ సారి ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లింది. యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని యువ జట్టు అద్భుతంగా రాణించింది. ఈ టూర్ సిరాజ్ ప్రత్యేకంగా నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టులు ఆడిన హైదరాబాదీ ఫాస్ట్ బౌలర్ ఏకంగా 185.3 ఓవర్లు ఓవర్లు వేశాడు. మొత్తం 23 వికెట్లు పడగొట్టాడు. ఇందులో తొమ్మిది వికెట్లు చివరిదైన ఓవల్ టెస్టులో తీసినవే. ఓవల్ టెస్ట్‌లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్‌ను గెలిపించడంతో భారత్ సిరీస్‌ను 2-2తో డ్రా చేసింది.

# రోహిత్ చెప్పడంతోనే యశస్వి జైస్వాల్ యూటర్న్

టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ చెప్పడంతోనే ముంబై జట్టును వీడాలనే నిర్ణయాన్ని యశస్వి జైస్వాల్ మార్చుకున్నాడని ముంబై క్రికెట్ అసోసియేషన్(ఎంసీఏ) ప్రెసిడెంట్ అజింక్యా నాయక్ తెలిపారు. ముంబై క్రికెట్ అసోసియేషన్‌లో కొనసాగితేనే కెరీర్ బాగుంటుందని యశస్వికి రోహిత్ అర్థమయ్యేలా చెప్పాడని నాయక్ వెల్లడించారు. ముంబై జట్టు తరఫున క్రికెట్ కెరీర్ ప్రారంభించిన యశస్వి జైస్వాల్.. ఆ మధ్య జట్టును వీడేందుకు సిద్ధమయ్యాడు.గోవా టీమ్ కెప్టెన్సీ ఆఫర్ చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నాడు. ముంబై క్రికెట్ అసోసియేషన్ ఎన్‌ఓసీ(నో అబ్జెక్షన్ సర్టిఫికేట్)కి కూడా దరఖాస్తు చేసుకున్నాడు. ఎంసీఏ సైతం అతనికి ఎన్‌ఓసీ ఇచ్చింది. ఆ తర్వాత ఏమైందో ఏమో తెలియదు కానీ యశస్వి జైస్వాల్ యూటర్న్ తీసుకున్నాడు. ముంబై జట్టులోని కొనసాగుతానని తెలిపాడు. అయితే




జైస్వాల్ యూటర్న్ నిర్ణయం వెనుక ఉన్న సీక్రెట్‌ను తాజాగా ఎంసీఏ అధ్యక్షుడు వెల్లడించాడు.'ముంబై జట్టులోనే కొనసాగాలని యశస్వి జైస్వాల్‌కు రోహిత్ శర్మ సూచించాడు. 42 రంజీ టైటిల్స్ గెలిచిన ముంబై జట్టులో కొనసాగడం ఎంతో గౌరవం, ప్రతిష్ట దక్కుతుందని యశస్వికి వివరించాడు. అంతేకాకుండా ప్రతిభ చాటుకోవడానికి యశస్వి జైస్వాల్‌కు ముంబై జట్టు ఒక మంచి వేదికగా నిలిచిందని, అందుకు ఈ నగరానికి కృతజ్ఞతతో ఉండాలని కూడా రోహిత్ చెప్పాడు. ఈ మాటలతోనే యశస్వి జైస్వాల్ తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు.'అని ఓ జాతీయ ఛానెల్‌తో అజింక్యా నాయక్ చెప్పుకొచ్చాడు.ఇంగ్లండ్‌తో జరిగిన ఆఖరి టెస్ట్‌కు రోహిత్ శర్మ హాజరయ్యాడు. మూడో రోజు ఆటను ప్రేక్షకుడిగా వీక్షించాడు. ఆ సమయంలో యశస్వి జైస్వాల్ శతకంతో చెలరేగాడు. సెంచరీ పూర్తయిన వెంటనే రోహిత్ శర్మవైపు తిరిగి ముద్దుల వర్షం కురిపించాడు. ఆ రోజు ఆట అనంతరం ఈ విషయాన్ని యశస్వి జైస్వాల్ మీడియాకు తెలియజేశాడు. 'రోహిత్ భాయ్ మ్యాచ్‌కు రావడం నేను చూశాను. ఆయనకు హాయ్ కూడా చెప్పాను. బాగా ఆడాలని రోహిత్ భాయ్ సైగలతో చెప్పాడు. సీనియర్ ఆటగాళ్ల నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. రోహిత్, కోహ్లీ భాయ్ సలహాలు నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

# నిజమా లేదా అబద్ధమా: వేప నిజంగా మధుమేహాన్ని తొలగిస్తుందా? మీకు సమాధానం ఇక్కడ ఉంది!!



ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అంచనా ప్రకారం, ప్రతి సంవత్సరం ప్రపంచంలో 1.6 మిలియన్ల మంది డయాబెటిస్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. 2030 నాటికి డయాబెటిస్ ప్రపంచంలో 7 వ అతిపెద్ద ప్రాణాంతక వ్యాధిగా మారుతుందని చిఊూ పేర్కొంది. డయాబెటిస్ అంటే శాశ్వత వ్యాధి, దీని వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. మరియు దీనికి చికిత్స చేయకపోతే ఇది మీ గుండె, రక్త నాళాలు, కళ్ళ మరియు మూత్రపిండాలకు హాని కలిగిస్తుంది. దాని గుర్తింపులో ఆలస్యం మరియు అవగాహన లేకపోవడం వల్ల, నియంత్రించడం చాలా కష్టం అవుతుంది. తిని తిని డయాబెటిస్‌తో పోరాడుతున్న వారు తమ ఆహారం గురించి మరింత అవగాహన కలిగి ఉండాలి. తీపి ఆహారాలకు, కూల్ డ్రింక్స్ కు మరియు ప్రశాంతతలకు దూరంగా ఉండటం ఎల్లప్పుడూ మంచిది. డయాబెటిక్ వారు తీసుకునే ఆహారంలో ఎల్లప్పుడూ అధిక ఫైబర్ ఆహారం, పిండి పదార్థాలు తక్కువగా మరియు ప్రోటీన్ల సమతుల్య మిశ్రమంగా ఉండాలి. ఈ వ్యాధితో పోరాడటానికి మీకు సహాయపడే అనేక మూలికలు మరియు సుగంధ ద్రవ్యాలు ఉన్నాయి. ఉదాహరణకు, మెంతులు మీ శరీరంలోని రక్తంలో పెరిగిన చక్కెర స్థాయిని తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. ఈ కథనంలో మరొక పేరు వేప, ఇది ఈ వ్యాధితో పోరాడటానికి ఇది చాలా ప్రసిద్ధి చెందింది. వేప పవిత్ర భారతదేశం అంతటా కనిపించే ఒక మొక్క వేప పవిత్ర భారతదేశం అంతటా కనిపించఒకమొక్క లేదా చెట్టు. వేప చెట్టు సుమారు 30 నుండి 35 అడుగుల ఎత్తు ఉంటుంది మరియు దానిలోని ప్రతి భాగం వైద్య లక్షణాలతో నిండి ఉంటుంది. ప్రాచీన కాలం నుండి భారతదేశం మరియు చైనా ఔషధాలలో వేప ఒక అంతర్భాగం. వేప చెట్ల ఆకులు, పువ్వులు, విత్తనాలు, పండ్లు, మూలాలు మరియు బెరడు అన్నీ ఔషధ ఉపయోగంలో ఏదో ఒక విధంగా ఉపయోగిస్తారు. అంటువ్యాధుల, మంట, జ్వరం, చర్మ వ్యాధులు లేదా దంతాల సమస్య వల్ల అన్ని వ్యాధులలో వేపను ఉపయోగిస్తారు కొన్ని అధ్యయనాల ప్రకారం, మధుమేహాన్ని నియంత్రించడంలో కొన్ని అధ్యయనాల ప్రకారం, మధుమేహాన్ని నియంత్రించడంలో వేప కూడా సహాయపడుతుంది. ఇండియన్ జనరల్ ఆఫ్ ఫిజియాలజీ అండ్ ఫార్మకాలజీలో ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, అనేక వ్యాధుల రాకను నివారించడంలో లేదా ఆలస్యం చేయడంలో వేప ప్రభావవంతంగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో



వేప అయితే రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో వేప నిజంగా సహాయపడుతుందనే వాదనపై ఇంకా చాలా పరిశోధనలు చేయాల్సి ఉంది. కానీ చాలా మంది నిపుణులు దీనికి మద్దతుగా నిలబడ్డారు. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, మీరు రోజూ వేప రసం త్రాగవచ్చు లేదా వేప ఆకులను మాత్రమే నమలవచ్చు. కానీ మితంగా మాత్రం తీసుకోవాలి. పరిమితికి మించి తీసుకోకూడదన్న విషయం గుర్తుంచుకోండి మరియు దీనిని ఉపయోగించే ముందు మీ వైద్యుడిని సంప్రదించండి. ఎనీటజీఎ వేప ఆకులు గ్లైకోసైడ్లు మరియు యాంటీ వైరల్ లక్షణాలు వేప ఆకులు గ్లైకోసైడ్లు మరియు యాంటీ వైరల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి మీ రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. డయాబెటిస్ వారి కోసం వేప నీరు లేదా వేప రసం ఎలా తయారు చేయాలి: డయాబెటిస్ ఉన్నవారు వారు తినే ఆహారంలో తరచుగా చేదు పదార్థాలను ఉపయోగిస్తారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం వేప రసంలో యాంటీ బయోటిక్ లక్షణాలతో క్రియాశీల పదార్థాలు కూడా ఉన్నాయి. తయారీ 1. 20 వేప ఆకులను అర లీటరు నీటిలో వేసి 5 నిమిషాలు ఉడకబెట్టండి. 2. ఆకులు మృదువుగా ఉడకడం ప్రారంభమవుతాయి మరియు నీరు ముదురు ఆకుపచ్చగా మారుతుంది. 3. ఈ నీటిని వడగట్టి మరియు దానిని ఒక కంటైనర్‌లో నింపి పెట్టుకుని రోజుకు కనీసం 2 సార్లు త్రాగండి. న్యూట్రిహెల్త్ వ్యవస్థాపకుడు న్యూట్రిహెల్త్ వ్యవస్థాపకుడు మరియు సంరక్షణ నిపుణుడు డాక్టర్ శిఖా శర్మ కూడా ఆరోగ్యకరమైన కషాయాలను వినియోగించాలని సిఫార్సు చేస్తున్నారు. వారి ప్రకారం, మీరు మెంతి పొడి, నేరేడు విత్తనాల పొడి, వేప పొడి మరియు వేపకాయ పొడులతో ఆరోగ్యకరమైన కషాయాలను తయారు చేయవచ్చు. మధ్యాహ్నం భోజనం ముందు మరియు రాత్రి భోజనానికి అరగంట ముందు వీటిలో ఏదో ఒక దానిని ఒక చెంచా పొడిని నీటితో కలిపి తీసుకోండి.నీటళి.ఇ‌నీఎ డయాబెటిస్‌ను నియంత్రించడం అంత తేలికైన పని కాదు డయాబెటిస్‌ను నియంత్రించడం అంత తేలికైన పని కాదు, కానీ ఆరోగ్యకరమైన అలవాట్లను అవలంబించడం ద్వారా మీరు కనీసం మీ రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచుకోవచ్చు. అయితే మీరు మీ ఔషధాలను వదిలివేసి ఈ ప్రిస్క్రిప్షన్లపై పూర్తిగా ఆధారపడాలని మేము సూచించము. మీ ఆహారంలో ఏదైనా పెద్ద మార్పులు చేసే ముందు మీరు ఒకసారి మీ ఆరోగ్య నిపుణుడిని సంప్రదించాలని గుర్తుంచుకోండి




# కాలిన గాయాలకు తక్షణ ఉపశమనం కలిగించే కలబంద, పెరుగు, తేనె..



సంవత్సరంలో వచ్చే అతి పెద్ద పండుగ దీపావళీ. దేశం మొత్తం చాలా ఉత్సహాంగా, ఆనందోత్సవాలతో 5 రోజు పాటు జరుపుకునే ఈ పండుగ నాడు టపాకాయలను కాల్చడం సంప్రదాయం. దీపావళి రోజున పిల్లలు మరియు పెద్దలు అందరూ క్రాకర్స్ కాల్చడం పరిపాటి. అయితే ఈ ఆనంద సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల గాయాలు అయ్యే ప్రమాదం ఉంది. టపాకాయలను కాల్చనడం వల్ల ఏర్పడే చిన్న చిన్న కాలిన గాయాలకు వెంటనే చికిత్స చేస్తే కాలిన గాయాలు వెంటనే మానిపోతాయి. మంట నుండి విముక్తి కలిగిస్తాయి.మీ కాలిన గాయాలకు ఉపశమనం కలిగించడానికి కొన్ని ఆయుర్వేద చిట్కాలున్నాయి. క్రాకర్స్ కాల్చడం వల్ల కాలిన గాయాలు చిన్నవైతే వాటిని ఈ సింపుల్ చిట్కాలతో నయం చేసుకోవచ్చు. ఇవి చాలా ప్రభావంతంగా మరియు సున్నితంగా నయం




చేస్తాయి. కాలడం వల్ల చర్మంపై ఏర్పడ్డ బొబ్బలు, చర్మంలో మంట, అసౌకర్యాన్ని వెంటనే తగ్గిస్తాయి. ఆ సింపుల్ చిట్కాలు ఏంటో మీరే చూడండి. అలోవెర జెల్ అలోవెర జెల్ :అలోవెర జెల్ చాలా ప్రభావవంతమైన హోం రెమెడీ. ఇది చర్మంలో మంటను వెంటనే తగ్గిస్తుంది. దీని ఉండే చల్లబరిచే గుణాలు కాలిన గాయం వల్ల ఏర్పడే చర్మంలో చీకాకును, కాలిన గాయాలను తగ్గిస్తుంది. అందుకోసం అందులో కొద్దిగా చన్నీటిని పోయాలి. తర్వాత అలోవెర ఆకు తీసుకుని ఫ్రిడ్జ్ లో ఉంచాలి. 5 నిముషాల తర్వాత జెల్ తీసుకుని కాలిన గాయం మీద 10-15నిముషాల పాటు అప్లై చేయాలి.చర్మంపై కాలిన గాయం మంట నుండి వెంటనే ఉపశమనం కలిగిస్తుంది.తేనె: తేనె:మరో ప్రభావంతమైన హోం రెమెడీ తేనె. ఇది చాలా సులభంగా అందరి వంటింట్లో



ఉండేది. కాలిన వెంటనే ఆ ప్రదేశంలో చల్లటి నీటితో తేనె కలిపి కాలిన గాయాలపై అప్లై చేయాలి.పెరుగు::పెరుగును ప్రభావంతమైన ప్రదేశంలో అప్లై చేయడం వల్ల వెంటనే ఉపశమనం కలిగిస్తుంది. కాలిన గాయాల వల్ల ఏర్పడ్డ మచ్చలు, గాయాలను పెరుగు ప్రభావవంతంగా తొలగిస్తుంది. అవసరం అనుకుంటే రోజుకు ఎక్కువ సార్లు అప్లై చేస్తుండండి.కీరదోసకాయను తీసుకుని మెత్తగా పేస్ట్ చేసి, అవసరం అయితే దీన్ని ఫ్రిడ్జ్ లో కొద్ది సేపు ఉంచాలి. ఇలా చల్లగా ఉన్నది కాలిన గాయాలపై లేపనంగా రాయడం వల్ల తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. పేస్ట్ చేసే సమయం లేకపోతే, స్లైస్ గా కట్ చేసి కాలిన గాయాలపై ఎక్కువ సమయం అప్లై చేయడం వల్ల వెంటనే ఉపశమనం కలుగుతుంది.

# శరీరంలో ఈ 8 అవయవాలు లేకుండా కూడా సాధారణ జీవితాన్ని గడపగలరని తెలుసా ?




మానవ శరీరం కాలానుగుణ మార్పులకు అనుగుణంగా మారుతూ ఉంటుంది. అదేక్రమంలో భాగంగా మానవ శరీరంలో కొన్ని అవయవాలు జతలుగా ఉంటాయి. ఏదైనా ప్రమాదం లేదా ఆరోగ్య సమస్యల కారణంగా జతలో ఒక అవయవాన్ని తొలగించిన ఎడల, ఆ అవయవం పనిని రెండవది తీసుకుంటుంది. అయితే, మీ శరీరంలో కొన్ని అవయవాలు లేకుండా కూడా సాధారణ జీవితాన్ని గడపగలరని మీరు ఎప్పుడైనా ఆలోచించారా ? ాజూనీనిబనీతీవట ఆతిబఇ‌నీలవతీ బిష్టవ పెద్ద పెద్ద ఆరోగ్య సమస్యలు లేకుండా జీవించగల అవయవాల జాబితాను ఇక్కడ పొందుపరచడం జరిగింది. కానీ, వైద్య కారణాలు లేకుండా వాటిని తొలగించమని మేము ప్రోత్సహించడం లేదు. ఈ వ్యాసం కేవలం అవగాహన కోసం మాత్రమే. కడుపు భాగం : కడుపు క్యాన్సర్తో బాధపడుతున్న కొంతమంది రోగులకు, ఆపరేషన్ ద్వారా, కొంతభాగం తొలగించవలసి ఉంటుంది. కానీ, ఈ విధానం తరువాత, అన్నవాహికను నేరుగా చిన్న ప్రేగులతో అనుసంధానించవలసి ఉంటుంది. క్రమంగా, ఇదే పూర్తిగా కడుపు యొక్క పనితీరును తీసుకుంటుంది. కానీ, ఇక్కడ విటమిన్ బి 12 యొక్క శోషణ మాత్రమే సమస్యగా ఉంటుంది. ఇది బైయెన్నియల్ ఇంజెక్షన్ల ద్వారా పరిష్కరించబడుతుంది. ాపెద్ద ప్రేగు : కొన్ని వైద్య పరిస్థితుల కారణంగా, పెద్ద ప్రేగును కూడా కొంతభాగం తొలగించవలసిన పరిస్థితులు కూడా నెలకొంటాయి. ఆ పెద్దపేగు భాగం లేకుండా కూడా మనిషి జీవించవచ్చు, కానీ మీకు కొలొస్టోమీ బ్యాగ్ అవసరంగా ఉంటుంది. అయినప్పటికీ, ఇది చిన్న ప్రేగు ద్వారా పాక్షికంగా పునరుద్ధరించబడుతుంది. దీని పరిమాణం తక్కువగా ఉన్న కారణంగా, మీరు తరచుగా బాత్రూంకు వెళ్ళవలసి ఉంటుంది. అపెండిక్స్(ఉండుకము): ఉండుకము శరీరం నుండి పూర్తిగా తొలగించినా కూడా, మీరు ఎటువంటి సమస్యలు లేకుండా జీవించగలిగినప్పటికీ, అది సమస్యలను కలిగించని ఎడల దానిని తొలగించాలని మాత్రం చూడకండి. కొన్ని అధ్యయనాల ప్రకారం, అనారోగ్యాల తర్వాత మీ ప్రేగుల పనితీరును పునఃప్రారంభించడానికి అపెండిక్స్ “మంచి” బ్యాక్టీరియాను విడుదల చేస్తుందని వివరించాయి. ఒక్కోసారి ఉండుకము వాపుకు గురవడం కారణంగా కడుపునొప్పి తలెత్తినప్పుడు, అత్యవసర పరిస్థితుల్లో ఈ ఉండుకాన్ని తొలగించవలసిన పరిస్థితులు నెలకొంటాయి.




# ముఖానికి నిమ్మరసం వాడుతున్నారా? అయితే ఈ సీరియస్ సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసుకోండి :



చర్మ సంరక్షణ కోసం మనము వివిధ మార్గాలను అనుసరిస్తుంటాము. వాటిలో కొన్ని మన చర్మానికి మంచి చేస్తే కొన్ని హాని కలిగిస్తాయి. ఎందుకంటే అందాన్ని మెరుగుపరుచుకోవడం కోసం మనం ఉపయోగించే కొన్ని బ్యూటీ కేర్ ఉత్పత్తులు చర్మంలో అనేక సమస్యలను కలిగిస్తాయి. కొన్ని బ్యూటీ ఉత్పత్తులపై అవగాహన లేకుండా నేరుగా చర్మంపై అప్లై చేయడం ద్వారా చర్మానికి చాలా హాని కలుగుతుంది. చర్మం తెల్లగా మారడం కోసం కొన్నిబ్యూటీ ఉత్పత్తులను వాడుతుంటాము. కానీ ఇవన్నీ కేవలం తాత్కాలికంగా తెల్లబడటం, సమస్యలను నివారించడం చేస్తాయి. కానీ తరువాత మన చర్మంపై మరింత తీవ్రమైన పరిణామాలను కలిగిస్తాయి. అందం సంరక్షణ కోసం నిమ్మరసంతో చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ దీని వల్ల చర్మానికి దుష్ప్రభావలు కూడా ఉన్నాయన్న విషయం మీరు తెలుసుకోవాలి. చాలా కథనాల్లో లేదా వ్యాసాల్లో మరియు పత్రికల్లో నిమ్మరసం ముఖానికి చాలా మేలు చేస్తుంది, చర్మంను కాంతివంతం చేస్తుందన్న కారణంగా దీన్ని మన ముఖానికి రాస్తుంటారు. అయితే దీన్ని తరచు ముఖంపై రాయడం వల్ల చర్మంలో తరచుగా వచ్చే చీకాకుల గురించి మనలో చాలా మందికి తెలియదు. వాస్తవంగా చెప్పాలంటే ఇది చర్మంపై వాడినప్పుడు ఇది చర్మానికి చాలా చీకాకు కలిగిస్తుంది. ఇలాంటి వాటి గురించి తెలియకపోవడం వల్ల మీలో ఎక్కువ సమస్యలు వస్తాయి. మీ ముఖం మీద నిమ్మరసం ఎలాంటి దుష్ప్రభావాలను కలిగిస్తుందో చూద్దాం. నిమ్మకాయ ఆమ్ల గుణం కలది వివిధ రకాల చర్మ సమస్యలను నివారించుకోవడంలో తరచుగా దీన్ని ఉపయోగిస్తుంటారు. కొన్ని సార్లు ఇది వ్యతిరేఖ ఫలితాలను చూపుతుంది. ఎందుకంటే నిమ్మరసంలో ఆమ్లగుణం అధికంగా, పిహెచ్ స్థాయిలు చాలా తక్కువగా ఉండటం వల్ల దీన్ని నేరుగా మీరు మీ ముఖం పై ఉపయోగించినప్పుడు ఇది చర్మంలో కొన్ని అసౌకర్యాలను కలిగిస్తుంది. ఇ‌నీఎ సున్నితమైన చర్మం అందం సంరక్షణ విషయానికి వస్తే సున్నితమైన చర్మ సంరక్షణకు ఇది పూర్తిగా వ్యతిరేఖంగా పనిచేస్తుంది. నిమ్మరసంను చర్మంపై ఎక్కువగా వాడటం వల్ల తరచుగా సమస్యలు చాలా తీవ్రంగా ఉంటాయి. చర్మంలోని నిమ్మరసం తరచుగా వాడటం వల్ల చర్మంపైపై ఎర్రటి-గోధుమ రంగు మచ్చలు ఏర్పడుతాయి. సున్నితమైన చర్మం ఉన్నవారు దీనికి ఎక్కువ



అవకాశం ఉంది. దురద మరియు దద్దుర్లు నిమ్మరసంలో అసిడ్ ఆమ్లం అధికంగా ఉంటుంది మరియు తరచూ చర్మంలో ఉపయోగించడం వల్ల ఇది దురదకు కారణమవుతుంది. చర్మంపై ఇటువంటి దుష్ప్రభాలు కలిగించడం వల్ల చివరికి కొంతకాలం తర్వాత చర్మంలో చాలామార్చులు వస్తాయి. కాబట్టి మీకు వాపు, దురద మరియు ఇతర అసౌకర్యం ఉంటే మీరు ఏ కారణం చేతనైనా నిమ్మరసం వాడకుండా ఉండాలి. చర్మంలో బొబ్బలు చర్మ బొబ్బల సమస్యలను కూడా కలిగిస్తాయి. ఎందుకంటే నిమ్మరసం జిడ్డుగల చర్మంలో సమస్యలను పెంచుతుంది, చర్మంలో దద్దుర్లు, బొబ్బలు ఏర్పడటానికి కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను మరియు ఆరోగ్యాన్ని తగ్గించడానికి అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం అని మనము భావించే నిమ్మరసం కేవలం చర్మానికి మేలు చేయడం మాత్రమే కాదు, ఎక్కువ హాని కూడా కలిగిస్తుంది. ఇది మీ చర్మాన్ని పొడిగా చేస్తుంది ఇది చర్మాన్ని మరింత పొడిగా చేసే శక్తిని కలిగి ఉంటుంది. డ్రై స్కిన్ ఉన్న వారు దీన్ని ఉపయోగించడం వల్ల చర్మాన్ని మరింత పొడిగా చేస్తుంది. మనము ఈ సమస్యను సీరియస్ గా తీసుకోకపోతే ఇది చర్మ సమస్యలను పెంచుతుంది. డ్రై స్కిన్ ఉన్నవారు నిమ్మరసం ఉపయోగించకపోవడమే ఉత్తమం. మృదుత్వాన్ని తొలగిస్తుంది




# వెయ్యి కోట్ల తరువాత మహేష్ మైత్రి.. సెట్టయ్యేనా?



తెలుగు సినీ ఇండస్ట్రీలో రాజమౌళితో వర్క్ చేయాలనే కోరిక ప్రతీ హీరోకు ఉంటుంది. సైడ్ క్యారెక్టర్ ఇచ్చినా చేయడానికి చాలామంది సిద్ధంగా ఉన్నారు. ఇక వన్స్ ఛాన్స్ దొరికితే అంతకుమించి అనేలా హార్డ్ వర్క్ చేస్తుంటారు. ప్రస్తుతం మహేష్ బాబు అదే ట్రావెల్ లో ఉన్నాడు. ఎంతో కాలంగా ఊరిస్తున్న ఈ కాంబినేషన్ ఎట్టకేలకు పట్టాలెక్కింది. ఇక దీని తరువాత మహేష్ ఎవరితో చేస్తారు అనే విషయంలో కూడా అనేక రకాల గాసిప్స్ ఇప్పటి నుంచే వైరల్ అవుతున్నాయి.  ప్రస్తుతం అయితే పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ ఎస్ఎస్ఎంబీ29 కోసం మహేష్ పూర్తిగా డెడికేట్ అయిపోయారు. 'బాహుబలి' తర్వాత ప్రభాస్ రేంజ్ మారిపోయినట్టు, ఇప్పుడు రాజమౌళితో కలిసి చేసే ఈ భారీ ప్రాజెక్ట్ తరువాత మహేష్ బాబుకు అంతర్జాతీయ స్థాయిలో క్రేజ్ రావడం ఖాయం అని ఇండస్ట్రీలో టాక్. మరో హాట్ టాపిక్ ఏంటంటే.. మహేష్ బాబు రాజమౌళి సినిమా తరువాత తన తర్వాతి సినిమా ఎవరితో చేస్తారు అనేది. ఇప్పటికే టాప్ ప్రొడ్యూసర్ మైత్రి మూవీ మేకర్స్ మహేష్‌ను సంప్రదించినట్టు సమాచారం. మహేష్ నెక్ట్స్ మూవీ కోసం భారీ అడ్వాన్స్ ఇవ్వడానికి మైత్రి సిద్ధంగా ఉందట. ప్రాజెక్ట్ దక్కించుకోవడానికి మైత్రి వారు ముందుగానే సైన్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే మహేష్ మాత్రం ఇంకా ఓ నిర్ణయం తీసుకోలేదు. ఇప్పట్లో ఏ ప్రాజెక్ట్ పర్మిషన్ ఇవ్వకూడదనే స్టాండ్‌లో ఉన్నట్టు చెబుతున్నారు. అయితే ముందు జాగ్రత్తగా మహేష్ బాబుతో తర్వాత సినిమా చేయడానికి మైత్రి వాళ్లు టాప్ డైరెక్టర్ల కోసం హంట్ మొదలుపెట్టారు. ప్రత్యేకంగా తమిళ దర్శకులు లోకేశ్ కనగరాజ్, నెల్సన్ దిలీప్‌కుమార్ వంటి వారితో చర్చలు జరుగుతున్నాయని సమాచారం. మహేష్ ప్రాజెక్ట్‌కి సంబంధించి క్రేజీ డైరెక్టర్‌ను రీచ్ కావాలనే టార్గెట్‌తో మైత్రి ప్రయత్నాలు చేస్తున్నారు. తమ బిజినెస్‌ను ఇప్పుడు ఇతర భాషల్లో విస్తరించాలనే లక్ష్యంతో, మహేష్‌తో కలిసి మల్టీ లాంగ్వేజ్ పాన్ ఇండియా సినిమాను ప్లాన్ చేయాలని ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ఇందులో మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే, మైత్రి మూవీ మేకర్స్ వారి తొలి ప్రయత్నం మహేష్ బాబు 'శ్రీమంతుడు'తోనే మొదలైంది. అప్పటి నుంచి వారిద్దరి మధ్య మంచి రిలేషన్ ఉంది.  అయితే ఇప్పుడు ఎస్ఎస్ఎంబీ29 బడ్జెట్ 1000 కోట్లు. ఇక నెక్ట్స్ సినిమా ఎవరితో చేసినా అంతకుమించి లేదా దానికి సమానంగా ఉండాలి. ఇక సినిమా రిజల్ట్ గ్లోబల్ లెవెల్ మరింత హై రేంజ్ లో ఉంటే మహేష్ మార్కెట్ స్థాయిని ఊహించడం కష్టమే. మహేష్ రేంజ్ ఇండియన్ స్టార్లను మించి పోతుందా అనే ఆసక్తి కూడా ఉంది. అందుకే మైత్రి వారు ఎలాంటి డైరెక్టర్‌తో సినిమా చేసినా, మహేష్ ఆ సినిమా నెక్ట్స్ లెవెల్ కి తీసుకెళ్తాడనే నమ్మకంతో ఉన్నట్టు తెలుస్తోంది.  ప్రస్తుతం మహేష్ అయితే పూర్తిగా రాజమౌళి సినిమా పనుల్లోనే మునిగిపోయారు. వేరే ఆలోచనలు లేకుండా సింగిల్ ఫోకస్‌తో ముందుకెళ్తున్నారు. రాజమౌళి సినిమా తర్వాతే కొత్త ప్రాజెక్ట్ గురించి ఆలోచించే అవకాశముందంటున్నారు. మైత్రి వారు మాత్రం ముందుగానే ప్లానింగ్ స్టార్ట్ చేసి, డైరెక్టర్ ఆప్షన్లు చూశాకే నెక్ట్స్ స్టెప్ వేయాలనుకుంటున్నారు. మరి ఈ కాంబినేషన్ సెట్టవుతుందా లేదా అన్నది ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది.



# అషు రెడ్డి.. చీరలో కూడా హై గ్లామర్ ట్రీట్!



ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన అషు రెడ్డి తరచూ సోషల్ మీడియా వేదికగా తన ఫోటోషూట్లతో, స్టైల్ స్టేట్మెంట్లతో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఒకవైపు సినిమాలు, వెబ్ షోలు, యాంకరింగ్, మరోవైపు ఇన్‌స్టాగ్రామ్‌లో రకరకాల లుక్స్ తో ఫాలోవర్లను పెంచుకుంటోంది. ఆమె పోస్ట్ చేసే ప్రతి ఫోటో సెకండ్లలో వైరల్ అవుతూ ట్రెండింగ్ లోకి వస్తుంటుంది.

లేటెస్ట్ గా అషు రెడ్డి ఒక ట్రెడిషనల్ లుక్‌లో నెటిజన్లను మెస్మరైజ్ చేసింది. చక్కటి చీరతో క్లాసీ మేకోవర్‌లో ఫోటోషూట్ చేసింది. మెస్మరైజ్ చేసే చిరునవ్వుతో, స్మార్ట్ పోజులతో అషు ఎట్రాక్షన్ పెంచింది. మోడ్రన్ ఎలిగెన్స్‌తో పాటు సాంప్రదాయ హంగు కలిపిన ఈ లుక్స్ కి నెటిజన్లు ఫిదా అయిపోయారు. క్రీమ్ కలర్ కాంబినేషన్‌లో ఉండే ఈ చీరలోని ఫ్లోరల్ డిజైన్, లైట్ మెటీరియల్ స్టైలింగ్ అషు లుక్‌ని మరింత అందంగా చూపించింది.  ఈ ఫోటోలకి "మాయం అయింది నా మనస్సు నీ వల్ల" అంటూ క్యాప్షన్ పెట్టింది. హ్యాష్‌ట్యాగ్స్‌తో పాటు, తన ఫొటోషూట్ బృందానికి క్రెడిట్ ఇస్తూ పోస్ట్ చేసింది. ఆమెను ఫాలో అయ్యే అభిమానులు, స్నేహితులు కామెంట్స్‌లో వర్షంలా ప్రశంసలు కురిపిస్తున్నారు. "సింప్లిసిటీకి, బ్యూటీకి పర్‌ఫెక్ట్ డెఫినిషన్", "గార్జియస్", "ఫెయిరీ టేల్ లుక్" అని కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. అషు రెడ్డి ట్రెడిషనల్ లుక్‌లోనూ ఎంత స్టన్నింగ్‌గా కనిపించగలదో మరోసారి నిరూపించుకుంది.  అషు రెడ్డి సోషల్ మీడియా యాక్టివిటీ ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కేవలం ఫ్యాషన్ లవర్స్ మాత్రమే కాదు, యూత్ కూడా ఆమె స్టైల్‌ని ఫాలో అవుతున్నారు. ఫోటోషూట్ లలో తనదైన మార్క్ చూపించడంలో ఆమె దిట్ట. వెస్ట్రన్, మోడ్రన్ లుక్స్‌లో అయితే టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుంది. ఇప్పుడు చీరలో కూడా అదే ఎఫెక్ట్ చూపించి ట్రెండ్ సెట్ చేసింది. ప్రస్తుతం ఆమె ప్రొఫెషనల్ కెరీర్ కూడా ఫుల్ జోష్ లోనే సాగుతోంది. యాంకరింగ్, షూటింగ్‌లతో బిజీగా ఉన్నా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్లతో టచ్‌లో ఉంటుంది.




# అనుష్క.. యోగా టీచర్ ఇంకా ఇబ్బంది పడుతోందా?



సీనియర్ హీరోయిన్ అనుష్క శెట్టి స్టార్ హీరోలతో సమానంగా స్టార్ డమ్ ను సంపాదించింది. దాదాపు రెండు దశాబ్దాల కెరీర్ లో అనేక పాత్రలతో ప్రేక్షకులను మెప్పించింది. ఆమె అరుంధతి లాంటి సినిమాలో నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అయితే ఇటీవల కాలంలో ఆమె నుంచి యాక్షన్ సినిమాలు రాలేదు. కానీ, తాజా సినిమా ఘాటీతో మళ్లీ యాక్షన్ పాత్రలో కనిపించి కనువిందు చేయనుంది. క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ కానుంది. తాజాగా సినిమా నుంచి ట్రైలర్ కూడా రిలీజైంది. ఇందులో ఆమె లుక్స్ బాగా వైలెంట్ గా ఉన్నాయి. ఈ క్రమంలోనే ఆమె లుక్స్ పై రకరకాల కామెంట్స్ వస్తున్నాయి.  లావైపోయినట్లు కనిపిస్తుందని ట్రోల్స్ వస్తున్నాయి. అయితే అనుష్క ఒకప్పుడు యోగా టీచర్. అలాంటి ఆమె శరీరాన్ని ఫిట్ గా ఉంచుకోవడంలో కష్టపడుతుందని అంటున్నారు.  కెరీర్ లో తొలుత యోగా టీచరైన అనుష్క.. సినీ కెరీర్ లో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించింది. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరితోనూ కలిసి పనిచేసింది. అరుంధతి, బాహుబలి సినిమాల్లో ఆమె పాత్రలు హీరోయిన్ గా ఇంకో స్థాయికి తీసుకెళ్లాయి. ఇక వేదంలో ఆమె పోషించిన పాత్రకైతే విమర్శకుల నుంచి సైతం అనుష్క ప్రశంసలు అందుకుంది. కానీ అనూహ్యంగా సైజ్ జీరో సినిమా ఒప్పుకోవడం ఆమె కెరీర్ గతిని పూర్తిగా మార్చివేసింది. ఈ సినిమా కోసం అనుష్క సహజంగానే చాలా బరువు పెరిగింది. మళ్లీ తగ్గించడానికి ఎంతో కష్టపడింది. కఠినమైన ఫిట్‌నెస్ మెయింటెన్ చేసినప్పటికీ, ఆమె ముందటి సైజ్ కు తిరిగి రావడం కష్టంగా మారింది. అయితే సినిమా కోసం బరువు పెరగడం ప్రశంసించదగినదే.. కానీ, ఆ తర్వాత యాథవిధిగా మాత్రం మారడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. బాహుబలి సినిమాల తర్వాత అనుష్క.. భాగమతి, మిస్ శెట్టి-మిస్టర్ పొలిషెట్టి చిత్రాలలో నటించింది. రెండు చిత్రాలలోనూ, అనుష్కను క్లోజ్ షాట్లలో స్లిమ్ గా చూపించడానికి నిర్మాతలు గ్రాఫిక్స్ ను ఉపయోగించారని తెలిసింది. అప్పట్లో దీనిపై విమర్శలు కూడా వచ్చాయి. అనుష్క బయటి ఈవెంట్లకు రాకపోవడానికి ఇది కూడా ఒక కారణం అని టాక్. ఇటీవల బాహుబలి 10ఏళ్ల సెలబ్రేషన్స్ కు కూడా ఆమె బహిరంగంగా కనిపించలేదు. తాజాగా ఘాటి ట్రైలర్‌లో, అనుష్క కు సంబంధించిన కొన్ని సన్నివేశాలపై కూడా విమర్శలు వస్తున్నాయి. ఆమెను సన్నగా చూపించడానికి సీజీని ఉపయోగించినట్లు కనిపిస్తోంది. దీంతో అభిమానులు కాస్త, నిరాశ చెందారు. మరి సినిమా విడుదలైయ్యాక పరిస్థితులు ఎలా ఉంటాయో మున్ముందు చూడాలి!

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**